## ఫాల్గుణ మాస అమావాస్య మరియు ఉగాది పర్వదినం సందర్భంగా గో దాణా వితరణ

శ్రీ స్తంభాద్రి సేవాసమితి ఖమ్మం.



**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఫాల్గుణ బహుళ అమావాస్యతో కూడిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా స్థానిక నగర పెద్దలు, దాల్ వ్యాపారులు, మార్కెట్ వ్యాపారులు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారముతో రూ.66,000/-ల విలువ కలిగిన గో గ్రాసమును, గో దాణా, బెల్లం, పచ్చిగడ్డి ను గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాల వారికి రూ.48,000/-, టేకులపల్లి గోశాలకు రూ.11000/-, 3వ పట్టణములోని వివిధ గోశాలల వారికి రూ. 7,000/-ల విలువ గలిగిన దాణా ను దాతల పక్షనా వితరణ చేయడమైనది. ఈ అమావాస్య నాడు గో దాణా కు ధన - వస్తు రూపేణా సహకరించిన యావన్మంది దాతలకు, వారి కుటుంబ సభ్యులకు శ్రీ స్థంభాద్రి వాసుని మరియు నడిచే ప్రత్యక్ష దైవం శ్రీగోమాతల అనుగ్రహం, ఆశిస్సులు కలుగవలెనని ఆయా గోశాలల యజమాన్యముల వారు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియచేసినారు. ఇట్టి గో సేవా కార్యక్రమం లో కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు శ్రీ సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, బుర్రి చంద్రయ్య, దాతలు, యజమానులు తదితరులు గోసేవలో పాల్గొన్నారు.

## దాట్ల హైస్కూల్ లో రంజాన్ ముందస్తు వేడుకలు

భిన్నత్వంలో ఏకత్వం పిల్లల్లో పెంపొందించాలి-హెచ్ ఎం కొమ్మవరపు కృష్ణయ్య





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** దంతాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన ముందస్తు రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హెచ్ ఎం మాట్లాడుతూ మన భారత దేశంలోని ప్రజలు కుల మత ప్రాంత భేదం లేకుండా అన్ని మతాల పండుగలను కలిసి జరుపుకోవడం అనవాయితీగా వస్తుందని, అలాగే మన పాఠశాలలో ప్రతి పండుగ జరుపుకొంటామని, దానిని కొనసాగిస్తూ ఈ రోజు ముందస్తుగా రంజాన్ పండుగ జరుపుకొని భిన్నత్వం లో ఏకత్వం అనే భావన పిల్లల్లో కలిగించామని, పండుగ ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు ఉపాధ్యాయులకు గ్రామ పెద్దలు జహంగీర్ సేమియా పాయసం పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయికుమార్, రోషిణి, యాకస్వామి, మాధవి, రిచిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు కడారి బాలేశం నియామకం

జాతీయ అధ్యక్షులు మనసాని కృష్ణరెడ్డి



**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో చీఫ్ :** జర్నలిస్టుల సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు కడారి బాలేశంని నియమించినట్లుగా సంఘం జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి ప్రకటించారు.గురువారం ఉగాది పర్వదినం సందర్భంగా హైదరాబాద్‌లోని బోడుప్పల్‌లో జర్నలిస్టుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించారు.30 యేండ్లుగా జర్నలిస్టుగా వివిధ పత్రికల్లో కొనసాగుతున్న కడారి బాలేశం సేవలు జర్నలిస్టుల హక్కుల కోసం ఉపయోగపడతాయనే ఉద్దేశ్యంతో బాలేశంకు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష బాధ్యతలను అప్పగిచ్చినట్లు జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.సీనియర్ జర్నలిస్టు కడారి బాలేశం జర్నలిస్టుల సంక్షేమ సంఘంలోకి రావడం ఆనందించాల్సిన పరిణామమని, జర్నలిజంలో ఆయనకు ఉన్న అనుభవం సంఘ బలోపేతానికి ఉపయోగపడుతుందన్నారు.అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్‌లో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం బాలేశం వంటి సీనియర్ల సేవలు వినియోగించుకుని బలమైన కార్యాచరణతో ముందుకు నడిచి తెలంగాణ జర్నలిస్టుల పక్షాన గట్టిగా కొట్లాడతామని మానసాని క కృష్ణారెడ్డి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. జర్నలిస్టు హక్కుల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీనియర్ జర్నలిస్టులను తమతో కలిసి పనిచేయడానికి రావాలని, వారిక సంఘంలో తగిన ప్రాతినిధ్య ఇస్తామని ఈ సందర్భంగా కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సంక్షేమ సంఘానికి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా తన మీద నమ్మకంతో నియమించినందుకు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చీకట్ల శ్రీనివాస్,జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి కి ఈ సందర్భంగా కడారి బాలేశం ధన్యవాదాలు తెలిపారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అన్ని డివిజన్ల కమిటీలను త్వరలోనే పూర్తి చేసి భారీ సభను నిర్వహించి జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తామని కడారి బాలేశం తెలిపారు.రానున్న రోజుల్లో సంఘ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేసి రాష్ట్రంలోనే బలమైన గుర్తింపు జర్నలిస్టుల సంఘంగా ఏర్పడటానికి జాతీయ,రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కార్యక్రమాలను నిర్వహిస్తానని బాలేశం తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చీకట్ల శ్రీనివాస్, జూబ్లిహిల్స్ డివిజన్ సంఘ బాధ్యులు శాసనాల సురేశ్,సీనియర్ పాత్రికేయులు ప్రకాశ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఈనెలాఖరులో కరీంనగర్‌లో ఉత్తర తెలంగాణ సభ**

ఈనెలాఖరులో ఉత్తర తెలంగాణ జర్నలిస్టుల సభను కరీంనగర్ పట్టణంలో నిర్వహించడానికి నిర్ణయించినట్లుగా జర్నలిస్టుల సంక్షేమ సంఘం బాధ్యులు తెలిపారు.ఈ సభ ద్వారా భారీ సంఖ్యలో జర్నలిస్టుల సంక్షేమ సంఘంలో సభ్యత్వాల నమోదు చేయడానికి ప్రణాళికను రూపొందించినట్లుగా వారు తెలిపారు.ఇప్పటికే జర్నలిస్టుల సంక్షేమ సంఘంలో సీనియర్ పాత్రికేయులు,వివిధ జర్నలిస్టుల సంఘాల నాయకులు భారీ సంఖ్యలో చేరడానిక ఆసక్తిచూపుతున్నారని వారు తెలిపారు.రానున్న రోజుల్లో అత్యధిక సభ్యత్వం కల సంఘంగా ఏర్పడటం ఖాయమని సంఘ బాధ్యులు ధీమా వ్యక్తం చేశారు.

## గురువు సేవలో ధన్యుడనయ్యాను: తనద శిష్యుడి ఎదుగుదలకు మురిసిపోయిన లగిశెట్టి ప్రభాకర్ సార్



**విజేత :జనగామ :** జనగామ పట్టణంలో "తల్లిదండ్రులు జన్మనిస్తే.. గురువులు జీవితాన్ని ఇస్తారు" అనే మాటను అక్షరాలా నిజం చేస్తూ, తన విద్యాబుద్ధులు నేర్పిన గురువును సత్కరించి తన కృతజ్ఞతను చాటుకున్నారు ప్రముఖ సామాజిక వేత్త, కళ్ళుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి. తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టి.ఎస్.యు.టి.ఎఫ్ ) జనగామ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని స్కాలర్ స్కూల్‌లో నిర్వహించిన 'పరాభవ నామ సంవత్సర ఉగాది సామాజిక కవి సమ్మేళనం' ఒక అద్భుతమైన గురు-శిష్యుల సంగమానికి వేదికైంది. ఈ కార్యక్రమంలో భాగంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు, ప్రముఖ కవి విశ్లేషకులు శ్రీ లగిశెట్టి ప్రభాకర్ గారిని వారి శిష్యుడు శాలువాతో ఘనంగా సత్కరించారు.

**పుత్రోత్సాహం మించిన గురు ఉత్సాహం**

సత్కార సమయంలో తన శిష్యుడి ఎదుగుదలను చూసి ప్రభాకర్ సార్ కళ్ళలో ఆనందం వెల్లివిరిసింది. ఈ సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ శిష్యుడు భావోద్వేగానికి లోనయ్యారు. "పుత్రోత్సాహంబు తండ్రికి పుత్రుడు పుట్టగానే కాదు.. పదిమందిలో ఆ పుత్రుని పొగిడినప్పుడే కలుగుతుంది" అన్న సుమతీ శతక పద్యంలా, తాను సమాజంలో పొందుతున్న గౌరవాన్ని చూసి తన గురువు గారు తండ్రిలా మురిసిపోయారని ఆయన కొనియాడారు.

**రాజకీయ, సామాజిక ఎదుగుదలపై గురువు దీవెనలు**

గత 30 ఏళ్లుగా సిపిఎం పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా కమిటీ సభ్యుడిగా, కళ్ళుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్న శిష్యుడి ప్రయాణాన్ని ప్రభాకర్ సార్ నిత్యం గమనిస్తూనే ఉన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆయన సతీమణి బూడిది జ్యోతి కౌన్సిలర్‌గా విజయం సాధించడం పట్ల గురువు గారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. "జ్యోతికి నా శు భాకాంక్షలు తెలుపు బిడ్డా.. నీ బాధ్యత పెరిగింది, ఇంకా ప్రజల కోసం బాగా పనిచేయాలి" అంటూ గురువు అందించిన దీవనలు వెలకట్టలేనివని ఆయన పేర్కొన్నారు. ముగింపు పలుకు "ఒక గురువు తన శిష్యుల నుంచి ఆశించేది వారు సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉండి, మంచి పేరు తెచ్చుకోవడమే. మనం ఎంత ఎదిగినా మన మూలాలను, మనకు అక్షరం నేర్పిన గురువులను మర్చిపోకూడదు" అని ఈ సందర్భంగా ఆయన సందేశాన్ని ఇచ్చారు. ఈ సత్కార కార్యక్రమం అక్కడ ఉన్న వారందరినీ ఆలోచింపజేయడమే కాక, గురు-శిష్య బంధానికి ఒక నిలువుటద్దంలా నిలిచింది.

## సమకాలీన సమాజానికి నైతిక దిక్సూచి నీలకంఠ శతకము




**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** తెలుగు సాహిత్యంలో శతక ప్రక్రియకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ప్రాచీన కవుల నుండి ఆధునిక కవుల వరకు ఎందరో కవులు శతక పద్యాలను రాశారు. అందులో చాలా వరకు సామాజిక, నైతిక, ఆధ్యాత్మిక, భక్తి భావంతో వచ్చినవి ఉన్నాయి. ఇప్పుడు ఆ వరుసలోనే బండి మల్లికార్జున్ రాసిన నీలకంఠ శతకము కూడా రావడం జరిగింది. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన మల్లికార్జున్ ఇంతకు ముందే 'బండి వారి మణిపూసలు' అనే కావ్యాన్ని మణిపూసల ప్రక్రియలో ప్రచురించారు. ఇప్పుడు తన రెండవ పుస్తకంగా "నీలకంఠ శతకము" ను ఆటవెలది పద్య రూపంలో తీసుకువచ్చారు. ఈ శతకములోని పద్యాలన్నీ "నిఖిల జగములేలు నీలకంఠ!" అనే మకుటంతో ముగుస్తాయి. అంటే లోకాలన్నింటినీ రక్షించే శివుడిని ప్రార్థిస్తూ, ఆయనకు మొరపెట్టుకుంటున్నట్లుగా ఈ పద్యాలు ఉన్నాయి. ఈ పద్యాలలో ఉపయోగించిన భాష చాలా సరళంగా, సామాన్యులకు సైతం అర్థమయ్యేలా ఉంది. క్లిష్టమైన గ్రాంథిక పదాలు వాడకుండా, వాడుక భాషకు దగ్గరగా ఉండటం వల్ల ఈ పద్యాలు నేరుగా పాఠకుడి హృదయాన్ని తాకుతాయి. ఇందులో కవి పలు సామాజిక అంశాలను స్పృశించాడు. వ్యక్తి వికాసానికి, నైతిక విలువల నిర్మాణానికి దోహదం చేసే అనేక విషయాలు ఇందులో ఉన్నాయి. సమాజంలోని అశాంతిని, మానవతా విలువల పతనాన్ని చూసి చలించిన కవి హృదయం నుండి జాలువారిన అక్షర రూపమే ఈ 'నీలకంఠ శతకము'. భక్తి మార్గంతో పాటు సామాజిక స్పృహను జోడించి, సరళమైన శైలిలో ఈ పద్యాలు సాగాయి.

**వాదులాడబోకు బాధలే మిగులును**
**మంచి మాటలాడి మసలుకొనుము**
**కఠిన వాక్కు పలికి కాబోకు చులకన**
**నిఖిల జగములేలు నీలకంఠ !"**

ఎవరితోనూ అనవసరమైన వాదనలకు దిగవద్దు. వాదించడం వల్ల చివరికి మనసుకి బాధ తప్ప ఏమీ మిగలదు. లోకంలో అందరితోనూ మంచిగా, మృదువుగా మాట్లాడుతూ జీవించాలి. ఎదుటివారిని నొప్పిస్తూ కఠినమైన మాటలు పలికే వ్యక్తిగా నువ్వు మారవద్దు అని కవి ఈ పద్యం ద్వారా హితవు పలుకుతున్నారు.మరొక పద్యంలో కవి ప్రస్తుత సమాజంలో మనిషి తన నైతికతను మరిచి, దానవుడిలా మారుతున్న తీరును ఎండగట్టారు. "నీతి మరిచే మనిషి నిలువెత్తు విషమాయె" (పద్యం 19) అంటూ మనిషి తన సహజ గుణమైన మానవత్వాన్ని కోల్పోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కులమతాల పేరుతో జరుగుతున్న గొడవలను కవి తీవ్రంగా ఖండించారు. "ఒడల రక్తమంత నొక్కటి గాదె" (పద్యం 21) అంటూ అందరిలో ప్రవహించేది ఒకే రక్తమని, కులము, మతము అనేవి మనిషిలోని మంచితనాన్ని పెంచేవిగా ఉండాలని దిశానిర్దేశం చేశారు.

**"బంధు బలగమున్న ప్రాణమొదులు వేళ**

వెంటరాదు కడకు వేడ్కమీర" (పద్యం 55) అంటూ ఆస్తిపాస్తులు, బంధుమిత్రులు శాశ్వతం కాదని కవి గుర్తుచేశారు. "కోట్లకొలది ధనము కూటికనెడు మాట" (పద్యం 39) అనే పద్యంలో ప్రాణం పోయేటప్పుడు ఏ సంపద వెంటరాదని, కేవలం మనం చేసే పుణ్యమే తోడుంటుందని వివరించారు. అలాగే, నేటి తరంవారు పక్కనున్న మనిషిని పట్టించుకోకుండా ఫోన్లలో మునిగిపోవడాన్ని (పద్యం 40) కూడా ఎత్తిచూపారు.ఇలా ఇందులో ఏ పద్యంను చదివినా ఎదో ఒక నీతిని బోధించెలా ఉంది. బండి మల్లికార్జున్ గారి ఈ 'నీలకంఠ శతకము' ఒక సామాజిక దిక్సూచి. మనిషి తనను తాను సంస్కరించుకుని, తోటివారి పట్ల ప్రేమతో, నీతితో ఎలా బతకాలో ఈ పద్యాలు నేర్పుతాయి. ఆధునిక కాలంలో కనుమరుగవుతున్న విలువలను తిరిగి గుర్తుచేయడానికి ఇదొక మంచి ప్రయత్నం. ఇది పెద్దలతో పాటు పిల్లలు కూడా చదువగలిగేలా ఉంది. తెలుగు సాహితీ క్షేత్రంలో బండి మల్లికార్జున్ తనకంటూ ఒక ప్రత్యేక స్థానంను ఏర్పరుచుకొని మరెన్నో మంచి పద్యాలను రాస్తారని ఆశిస్తున్నాను.

ప్రతులకు..
బండి మల్లికార్జున్,
గ్రా. నాగ్వారం, మం. బంట్వారం,జిల్లా. వికారాబాద్, తెలంగాణ.
సెల్. 9701321734.

సమీక్షకులు...
కందుకూరి భాస్కర్,9703487088.

## అమెరికా సామ్రాజ్య వాదాన్ని వెతిరేకిద్దాం

23 నుండి 30 వరకు విస్తృతంగా భగత్ సింగ్ వర్ధంతి సభలను జయప్రదం చేయండి.

23న ఖమ్మం నగరంలో కాగడాల ప్రదర్శనకు విద్యార్థి యువకులు ప్రజల పద్ధతిని పాల్గొని విజయవంతం చేయగలరు.



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఆదిపత్యం కోసం యూద్దోన్మాదాన్ని ప్రేరేపిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలని పి వై యల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్, పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరి వెంకటేష్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి విద్యార్థి యువకులకు పిలుపునిచ్చారు. మార్చ్ 23 న జరిగే భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించి గోడపత్రికను శుక్రవారం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రం లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు అమెరికా తన ఆధిపత్యం ,వివిధ దేశాల్లో ని చమురు నిల్వలను ,ఆర్థిక , మానవ వనరులను దోచుకోవడం కోసం తను ఇతర దేశాలపై యుద్ధం చేస్తున్నది. ఇది కరెక్ట్ కాదనిఅన్నారు. నేడు ఇరాన్ పరిస్థితి అదేనాన్నారు. ఇరాన్ లోని చమురు నిల్వలను దోచుకోవడం కోసం గత ఇరవై రోజుల నుండి ఇరాన్ పై యుద్ధం చేస్తున్నది. పైకి మాత్రం ఇరాన్ అణు ఆయుధాలు తయారు చేస్తున్నాదని బూచి చూపిస్తున్నాడు ట్రంప్. అసలు విషయం ఆధిపత్యం వహిస్తూ చమురు దోచుకోవడంఅన్నారు. కానీ యుద్ధం ప్రకటించిన మూడు రోజులకే అమెరికా తోకముడిచింది అన్నారు. యుద్ధం ఎప్పుడూ ఇరుదేశాలకు నష్టం తెస్తుంది ముక్యంగా పేదలకు. అనేక రకాల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. యూద్ధమ్ వలన పేదలు చాలా నష్టపోతారని ,వలసలు మరింత పెరుగతాయనిఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలు దెబ్బతీస్తాయని కోలుకోవడం కోసం పన్నులు వేస్తె అవి పేదలకు భారం అవుతాయిఅని భగత్ సింగ్ ఆనాడే చెప్పినాడు అన్నారు.కావున యూద్దాన్ని వెతిరేకస్తూ యువత విద్యార్థులు అందరు రోడ్లమీదికి రావాలని పిలుపునిచ్చారు. మన దేశ ప్రధాన మంత్రి పేదల పక్షం కాకుండా అమెరికా ఇజ్రాయెల్ సామ్రాజ్యవాద ఆధిపత్యం కిందికి వెళ్లడానికి అలా కాకుండా యుద్ధం ఎవరు చేసిన తప్పేనాని ఎక్కడ చెప్పలేదన్నారు. ఇలా మౌననగా ఉంటూనే అంతర్గతంగా అమెరికా సామ్రాజ్యవాదానికి వత్తాసు పలుకుతున్నాడు అన్నారు. మోడీ అధికారం లోకి వచ్చినప్పటి నుండి విద్యార్థుల కు యువతకు అనేక వాగ్దానలు చేశాడు మోడీ గారు ముక్యంగా ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తాన్నన్నాడు ఇవ్వలేదు. విద్యారంగానికి నిధులు కేటాయింపు తగ్గించాడు ఇలా చాలా ఉన్నాయి అన్నారు. వీటిన్నంటి పై విద్యార్థుల యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమం చేయాలనీ అందులో భాగంగానే భగత్ సింగ్ , రాజ్ గురు ,సుఖదేవుల 95 వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 23 నుండి 30 వరకు గ్రామాలల్లో సమావేశాలు, సదస్సులు, సభలు జరపాలిని అలానే 23 సాయంత్రం ఐదు గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి పాత బస్టాండ్ వరకు కాగడాల ప్రదర్శనను మరియు 24 నుంచి ఫోటో ఎగ్జిబిషన్స్ ను జయప్రదం చేయాలని వారు విద్యార్థి యువకులకు ప్రజలకు మేధావులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు పి వై ఎల్ జిల్లా కార్యదర్శి జిక్కుల భరత్ పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్ పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి టి యు సి ఐ జిల్లా నాయకులు సివై పుల్లయ్య అరుణోదయ జిల్లా అధ్యక్షుడు యోగానందం పి వై ఎల్ డివిజన్ కార్యదర్శి సిహెచ్ ధరణ్ నగర కార్యదర్శి మక్కా రవీందర్ పిడిఎస్యు నాయకులు వినయ్ సురేష్ సాదిక్ హరిచంద్ర ప్రసాద్ టి యు సి ఐ ఏరియా కార్యదర్శి కే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం గడ్డపై పేదల ఇళ్ల కూల్చివేత వెనుక భారీ కుట్ర

311 మందికే ఇళ్లా మిగిలిన పేదల మాటేమిటి.

భూదాన్ భూముల్లో పేదలకు పక్కా ఇళ్లు నిర్మించాలి.

ఆరు గ్యారంటీలు 'సున్నా'కమీషన్లు 'మిన్న'.

ఖమ్మం నుంచే కాంగ్రెస్ పతనం ప్రారంభం.

బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు.

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఆందోళన.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై కలెక్టర్‌కు బీజేపీ వినతి పత్రం.





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికొదిలేసి పేదల పాలిట శాపంగా మారిందని భారతీయ జనతా పార్టీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. ఖమ్మం గడ్డపై పేదల ఇళ్ల కూల్చివేత వెనుక భారీ కుట్ర దాగి ఉందని, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం ఈ దుర్మార్గానికి ఒడిగట్టిందని బీజేపీ ఆరోపించింది. శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన భారీ ఆందోళన కార్యక్రమం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలకు వేదికగా నిలిచింది. దివాళా తీసిన ఆర్థిక వ్యవస్థ, ఇళ్లు కోల్పోయి రోడ్డున పడ్డ నిరుపేదల ఆక్రందనల నడుమ ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ శ్రేణులు కదంతొక్కాయి. పార్టీ జెండాలు చేత పట్టి కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఆందోళన అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున కలెక్టర్ కు వెళ్లి నినాదాలు చేశారు.అనంతరం జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు.

**పేదల ఇళ్లపై ప్రతాపం - పాలకుల కమీషన్ల దాహం**

పేదలు ఎంతో కష్టపడి తమ రక్తాన్ని చెమటగా మార్చి ఖమ్మం నగర సమీపంలోని భూదాన్ యజ్ఞ బోర్డు భూముల్లో నిర్మించుకున్న ఇళ్లను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడంపై ఆందోళనకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో పేదల పొట్టకొట్టడం దారుణమని బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు మండిపడ్డారు. ఇళ్లను కూల్చివేసిన అనంతరం కేవలం 311 మందిని మాత్రమే అర్హులుగా చూపిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, మరి మిగిలిన నిరుపేదల పరిస్థితి ఏమిటని వారు సూటిగా ప్రశ్నించారు. తక్షణమే భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

**ఆరు గ్యారంటీలు సున్నా.. అవినీతి మిన్న**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, 420 కల్లబొల్లి హామీలతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చిందని బీజేపీ నాయకులు విమర్శించారు. పదవి చేపట్టి ఇన్నాళ్లవుతున్నా ఏ ఒక్క హామీని కూడా చిత్తశుద్ధితో అమలు చేసిన దాఖలాలు లేవని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు, వృద్ధులకు ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసి నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు రాష్ట్ర ఆదాయ వనరుల విషయంలో ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు, వాస్తవాలకు పొంతన లేదని వారు ఎండగట్టారు. 2.3 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం, ప్రస్తుతం కేవలం 1.4 లక్షల కోట్లకు పరిమితం కావడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీయడానికి సంకేతమని విశ్లేషించారు. అప్పుల కోసం పాకులాడుతున్న ప్రభుత్వం, కాంట్రాక్టుల్లో 40 శాతం కమీషన్లకు ప్రాధాన్యత ఇస్తోందని సంచలన ఆరోపణలు చేశారు.

**ఖమ్మం నుంచే కాంగ్రెస్ పతనానికి నాంది**

నిరుపేదల ఉసురు తగిలిన కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభమవుతుందని బీజేపీ నాయకులు జోస్యం చెప్పారు. పేదలకు న్యాయం జరిగే వరకు, ప్రభుత్వం తన హామీలను నెరవేర్చే వరకు తమ పోరాటం ఇక్కడితో ఆగిపోదని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బీజేపీ చేపడుతున్న ఈ ఆందోళన కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తికి ఇది అద్దం పడుతోందని వివరించారు. ఈ ప్రజా ఉద్యమానికి ఈటల రాజేందర్, బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి రాష్ట్ర అగ్రనాయకత్వం పూర్తి మద్దతు ఉందని, రేవంత్ రెడ్డి మెడలు వంచైనా ప్రజల హక్కులను కాపాడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ధర్నా చౌక్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ కు చేరుకుని ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ, కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుల్లారావు యాదవ్, నాయకులు నున్నా రవికుమార్, రవిరాథోడ్,గుత్తా వెంకటేశ్వర్లు, మందడపు సుబ్బారావు,, రామ్మెట్టి నాగేశ్వరరావు, కుంచెం కృష్ణారావు, వక్కలంక సుబ్రమణ్యం, మేకల నాగేందర్, మంద సరస్వతి,రజిని రెడ్డి, ఏలూరి నాగేశ్వరరావు, మణి, ఇవి రమేష్, జ్వాల నరసింహారావు, గడిల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పుండు ఒక్కచోట ఉంటే.. మందు ఇంకో చోట పెడితే నయం అవుతుందా..?

సమాజం నిండా విస్తరించిన అసూయ ద్వే షా లు, అమానవీర సంస్కృతికి టీవీ ప్రసారాలు సీరియళ్లు కారణమేమో..?

సమాజాన్ని ని ట్ట నిలువునా చీల్చే ఈ రుగ్మతల పైన ఉక్కు పాదం మోపాల్సిందే.

నూతన సంస్కృతి కోసం కలిసి పోరాడాల్సిందే... "

సీనియర్ జర్నలిస్ట్ ఆదిల్



**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ :** సమాజంలో ఇరుగుపొరుగు బావన లతో పాటు స్నేహ సంబంధాలను కొనసాగించుకోవడం ద్వారా తోటి మనిషిని సాటి మనిషిగా చూసే మానవ విలువలను మరింత వ్యాప్తి చేస్తూ ఘర్షణలు, అసూయ ద్వేషాలు, ఆదిపత్యానికి తా వు లేనటువంటి నూతన వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని మనిషి అనాదిగా కోరుకుంటున్నాడు. కానీ ఎక్కడో ప్రారంభమైనటువంటి అసూయ, స్వార్థం కలిసి ఉండకుండా మనిషిని మనిషిగా చూడకుండా ఆధిపత్య భావనతో నిత్యం సంఘ ర్షించుకోవడం నేడు సమాజంలో పరిపాటి అయింది. అది కులాలు, మతాల మధ్యన మాత్రమే కాకుండా ఒకే కులంలోనూ, కుటుంబంలోనూ, కుటుంబశీ లోని పొరుల కలతలకు కారణం కావడమే మరింత ఆందోళన కలిగించే విషయం. కుటుంబ సభ్యుల మధ్యన కనీసమైన బందాలు లేకపోవడం, ఎవరికి వారే అనే ధోరణి, ఆదిపత్యాన్ని చలాయించడం, కుటుంబ గౌరవాన్ని నాయకత్వాన్ని సమర్థి శీచకపోవడం, లక్ష్యం ఆదర్శం వంటి విలువలను కనీసం గా పాటించకపోవడం వలన ఆ ఇంటిలో ఉన్నటువంటి పిల్లలు ఇతర కుటుంబ సభ్యులందరికీ కూడా ఈ రుగ్మతలు సాధారణం అయిపోయినవి. తద్వారా భిన్నమైన మనస్తత్వాల మధ్యన పిల్లల చదువులు, ఉద్యోగాలు, పని పరిస్థితులు, పెద్దలను గౌరవించడం చిన్నల ప్రేమించడం వంటి కనీస లక్షణాలకు కూడా కుటుంబాలు దూరమవుతున్నటువంటి పరిస్థితులను మనం కళ్లా రా చూడవచ్చు. సమాజంలో నెలకొన్న పరిస్థితులు కుటుంబం పైన ప్రభావం చూపిస్తే కుటుంబాలలో ఉన్నటువంటి నూతన పోకడలు కూడా సమాజాన్ని మరింత భ్రష్టు పట్టించడానికి కారణం కావచ్చు కూడా. ఈ రకమైనటువంటి వైరుధ్యం పరస్పర సంబంధాలలో ఉన్నటువంటి అనర్థాలను గ్రహించి తొలినాల్ల లోనే చికిత్స చేయించకపోతే సమాజం మొత్తము భ్రష్టు పట్టిపోతుంది. హింసా పూరిత వాతావరణం చోటు చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ రకమైనటువంటి చికిత్స చేయాల్సినటువంటి బాధ్యత బుద్ధి జీవులు, మేధావులు, విద్యాసంస్థలు, మీడియా, టీవీ ప్రసారాలు, సాహిత్యము, గ్రంధాలయాలు, వివిధ కళారూపాల పైన ఎంతగానో ఆధారపడి ఉన్నది.అయితే ఏ సామాజిక బాధ్యత అయితే ఈ కళారూపాలు, సాహిత్యము, మేధావుల పైన ఆధారపడి ఉన్నదని మనం చెప్పుకుంటున్నామో ప్రధానంగా అలాంటి బాధ్యతని టీవీ ప్రసారాలు సీరియళ్లు సెల్ఫోన్ వ్యవస్థ మరింత భ్రష్టు పట్టించడాన్ని గమనిస్తే ఈ సాధనాలే ఇవాళ మానవ సమాజాన్ని నిండా ముంచుతున్నాయని అర్థం చేసుకోగలము. ఉత్తమ సాహిత్యం ద్వారా కథలు గాథలు నాటికలు గేయాలు పాటల ద్వారా రచయితలు కవులు తమ పాత్ర పోషిస్తూనే ఉన్నారు. పాఠశాలల్లో యాంత్రిక యుగంలో భాగంగా నైతిక విలువలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వకుండా సాంకేతిక పరమైన అంశాలకు ఇతర విషయాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల కూడా కొంత మానవీయ విలువలు కోల్పోతున్న మాట కూడా వాస్తవం. ఇక టీవీ ప్రసారాలలో సెల్ ఫోన్ వ్యవస్థలో మొత్తము సామాజిక రుగ్మతలను పెంచి పోషించే అమానవీర సన్నివేశాలు, మనిషిని మృగాన్ని తయారు చేసేటువంటి సందర్భాలు, అర్ధ నగ్న దృశ్యాలు, క్లబ్బులు పబ్బులు ఈవెంట్ కూడా టీవీలకు సెల్ ఫోన్ లకు తోడు కావడం వలన మరింత బరితెగించినటువంటి లక్షణాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ కార్యక్రమాలకు ప్రభుత్వాల యొక్క అనుమతి ఉన్న కారణంగా దీనిని ఆపే అధికారం ఎవరికి లేకుండా పోవడంతో ఎవరు బాధ్యులు..? ఎవరు బాధితులు..? అర్థం కాకుండా పోతున్నది. అనేక అశ్లీల దృశ్యాలు సెల్ఫోన్ వ్యవస్థలో యువతను స్త్రీలను పురుషులతో సహా సమాజాన్ని మొత్తం ప్రభావితం చేస్తూ దురలవాట్లు పారిన పడడానికి ఆస్కారం అవుతుంటే ఈ విషయాల మీద దృష్టి పెట్టకుండా కేవలం సామాజిక అశాంతి అనే పేరుతో పోలీసు వ్యవస్థను పురికొ ల్పడం ఎంతవరకు సమంజసం...? పుండు ఒకచోట ఉంటే మందు ఒకచోట పెడితే గాయం నయం అవుతుందా? విద్యావేత్తలు కూడా తమ బాధ్యతను నిర్వర్తించే క్రమంలో పాఠ్యాంశాలకు రూపకల్పనలో ప్రధానంగా నైతిక విద్యకు హెచ్చు ప్రాధాన్యత నివ్వాల్సినటువంటి అవసరం ఉంది. అత్యున్నత స్థాయి తరగతి వరకు కూడా నైతిక విలువలు ప్రధాన పాత్ర పోషించే విధంగా ఒక సబ్జెక్టుగా ఉండాలి.

**టీవీ ప్రసారాలు, సీరియల్ వ్యవస్థకు వస్తే**

ఒకవైపు అసూయ ద్వే శాలను పెంచి పోషించే సంభాషణలు సన్నివేశాలతో కుట్రలు కుతంత్రాలకు ఆజ్యం పోస్తూ ఉంటే మరొకవైపు అర్ధనగ్న దృశ్యాలు, అంగాంగ ప్రదర్శనలు, రెచ్చగొట్టే వేషధారణలు, సీరియళ్లు ప్రసారాలలో పెద్ద మొత్తంలో చోటు చేసుకోవడంతో కూడా అనేక అనర్థాలు బయట జీవితంలో జరగడానికి ఆస్కారం ఉంటుందని అనేకమంది సామాజిక మనో వైజ్ఞానిక మేధావులు అభిప్రాయపడుతున్నరు. ఇంకా స్త్రీల పైన అమానవీయ పరిస్థితుల్లో అనే అనేక చోట్ల అత్యాచారాలు హత్యలు జరుగుతున్న తరుణంలో పసిపాపల పైన కూడా జరుగుతున్న దాష్టీకాలకు అంతులేని సందర్భంలో ఈ రుగ్మతలను అదుపు చేసే అవకాశం లేకపోవడం విచారకరం." వాళ్లంతా మన తల్లులు చెల్లెలు పిల్లలు అనే భావన గనుక సమాజంలో ఉన్న సభ్యులందరికీ ఉంటే ఈ దుర్లక్షణాలను అందరూ ముక్తకంఠంతో ఖండించాలి. ప్రభుత్వాలు కూడా కారణమైనటువంటి వ్యక్తులు వ్యవస్థ లేదా సన్నివేశాలు సంఘటనలను లేదా చెడగొట్టే ప్రచారాలపైన ఉక్కు పాదం మోపగలిగితేనే ప్రశాంతమైన జీవితం గడపడానికి ఆస్కారం ఉంటుంది. ఆకాశంలో సగం అని గర్వంగా చెప్పుకుంటున్న మహిళా లోకం ఆసుపత్రులు పాఠశాలలో ప్రయాణంలో ఎక్కడ కూడా భద్రంగా జీవితం గడిపే ఆస్కారాలు లేవు. సామూహిక అత్యాచారం చేసి దాహం అవుతుంది మంచినీళు కావాలని అంటే ఆ మూర్ఖులు మూత్రం చేతిలో పోసి తాగుమన్నటువంటి దుర్మార్గ చరిత్రకు ఒడిగట్టినటువంటి కొంతమంది యువకులు ఉన్నటువంటి దేశం మనది. అలాంటి వాళ్లు సిగ్గుతో తలవంచుకోవాలంటే భవిష్యత్తులో సంఘటన జరగకుండా ఉండాలంటే నేరాన్ని నిర్ధారించి కఠిన శిక్ష అమలు చేయాలి. ప్రజల సమక్షంలో ఉరి తీయడం, ఆ నేరస్తుల తల్లిదండ్రులతో మాట్లాడించడం, సమాజం మద్దతును కూడా కట్టడం చాలా అవసరం". ఈ రకమైనటువంటి ప్రయత్నాన్ని ఒకవైపు బుద్ధి జీవులు మేధావులు ఉపాధ్యాయులు సంఘసంస్కర్తలు సాహితీవేత్తలు కొనసాగించడానికి ఆస్కారం ఉంది. కానీ అదే సందర్భంలో అక్రమాలకు ఆ జ్యం పోసే విధంగా కొనసాగుతున్నటువంటి ధూమపానం మద్యపానం క్లబ్బులు పబ్బులు ఈవెంట్ చెడు వ్యసనాలను రెచ్చగొట్టే దొరణులకు ఆ దంబరాలకు ఆస్కారం ఇచ్చేటువంటి సన్నివేశాలను అయితే ప్రభుత్వం నిషేదించాలి కదా! " ప్రభుత్వం మౌనంగా ఉంటూ స్వేచ్ఛపేరుతో అవకాశాలకు అనుమతిస్తూ సంఘటనలు జరిగిన తర్వాత బాధపడుతూ శాంతి భద్రతల సమస్యలుగా సృష్టిస్తే ప్రయోజనం ఏమిటి..? ఇది నిజంగా శాంతిభద్రతల సమస్యలు కానేకావు అసమానతలు అంతరాలకు ఇక్కడ ఆస్కారమే లేదు తోటి మనిషిని సాటి మనిషిగా చూడగలిగే మహోన్నతమైనటువంటి ఆలోచన మానవీయ దృక్పథాన్ని పెంచి పోషించవలసినటువంటి తరుణం మాత్రమే. " భయంతోనా, లేక భక్తితోనా, విచక్షణతోనా, శిక్షతోనా ఈ కరుడుగట్టినటువంటి దుర్వ్యవస్థను ప్రక్షాళన చేయడానికి ప్రభుత్వాలతో పాటు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాల్సిందే! "తన వరకు వస్తే అనే భావన ప్రతి ఒక్కరికి ఉన్నప్పుడు ఈ సంఘటనలు జరగకుండా ఉండే ఆస్కారం ఎక్కువగా ఉంటుంది. చూసే కోణాన్ని బట్టి సన్నివేశం, సందర్భం, దుష్ప్రభావం ఆధారపడుతుంది. అలాంటి వాటిని టీవీ ప్రసారాలు సీరియల్లో విపరీతంగా ప్రసారం చేస్తూ, యువతను రెచ్చగొడుతూ, ఇదే జీవితమనే విధంగా మద్యపానం ధూమపానాన్ని తెరమీద చూపిస్తూ, అనర్తా లకు ఆజ్యం పోస్తూ, కుటుంబాలను భ్రష్టు పట్టిస్తూ, కుటుంబ బంధాలను తెగతెంపులు చేస్తూ, కలిసి లేకుండా చేసే విధంగా ఉన్న చర్యలు కథలు రాసే రచయితలు సంభాషణలు రాసే వాళ్ల పైన కూడా కఠిన చర్యలు తీసుకోవాలి. " సీరియల్ మొత్తం కుట్ర కుతంత్రాలతో చూపించి విడదీసే విధంగా రాసి చివరికి ఎక్కడో ఒక వాక్యంలో నీతిని చూపిస్తే ఎవరికీ చేరుతుంది? ఈ పద్ధతులు రచయితలు నిర్మాతలు దర్శకులు మార్చుకోవాలి. ప్రసారాలకు పరిమితి ఇచ్చే ముందు ప్రభుత్వాలు మేధావులు బుద్ధి జీవులతో పరిశీలింప చేయాలి. అవసరమైన మేరకు తప్ప శృంగారాన్ని అనుమతించకూడదు. చివరిగా ధూమపానం మద్యపానం వంటి రుగ్మతలను శాశ్వతంగా సమాజం నుండి నిషేధించి ఆ మత్తులో అనర్థాలు జరగడానికి ఆస్కారం లేకుండా ప్రభుత్వాలు చూడాలి. ఈ విషయాలన్నీ పాలకులకు ప్రభుత్వాలకు నాయకులకు తెలియదా? కానీ కొంతమంది లబ్ధి కోసం, పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనం కోసం సామాన్య ప్రజలను ఆహుతి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం వల్లనే నేటి సమాజం ఇంత దిగజారిపోయింది. దీనికి పేదవాళ్లు మధ్యతరగతి వాళ్ళు పేదరికం కారణం కాదు, అనర్థాలను అదుపు చేయలేని ప్రభుత్వాలు బాధ్యత వహించాలి .

# ఉమ్మడి వరంగల్ ను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** రాష్ట్ర ప్రభుత్వం తరుపున శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాను విస్మరించారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందిస్తూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పై పెట్టిన శ్రద్ధ రాష్ట్ర రెండవ రాజధానిగా హైదరాబాద్ కు దీటుగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామని ప్రకటించినప్పటికీ వరంగల్ పై దృష్టి పెట్టలేదని తెలిపారు.వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు, కొత్త ప్రాజెక్టులు,పరిశ్రమల ఊసే లేదని తెలిపారు. అలాగే దేవాదుల ఎత్తిపోతల పథకం సకాలంలో పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించలేని, పేదల పెన్నిది అయిన వరంగల్ ఎంజీఎంకు అవసరమైన నిధులు కేటాయించలేదని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన నిరుద్యోగ భృతి అంశాన్ని ప్రస్తావించకుండా మరోసారి గత ప్రభుత్వాల మాదిరిగానే నిరుద్యోగులను మోసం చేశారని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల అర్హులైన మహిళలకు రూ. 2500 వారి ఖాతాలో జమ చేస్తామన్న హామీ నెరవేర్చలేదని పేర్కొన్నారు. అలాగే రైతులను ఆదుకునేందుకు రైతు భరోసా సకాలంలో అందించడం లేదని తెలిపారు. వరంగల్ నగరంలోని మురికి వాడల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక బడ్జెట్ లో లేదని తెలిపారు.

# ముస్లిం సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట.. డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనపర్తి కిరణ్



**విజేత హన్మకొండ జిల్లా బ్యూరోచీఫ్ :** ముస్లిం సోదరుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అందులోని భాగంగానే పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ తోఫా ను అందజేస్తుందని హాసన్ పర్తి గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనపర్తి కిరణ్ అన్నారు శనివారం హాసన్ పర్తి 66వ డివిజన్ లో వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారి ఆదేశాల మేరకు ఈద్ ముబారక్ రంజాన్ తోఫా ముస్లిం సోదరులకు సోదరీమణులకు అందజేశారు

**ఈ సందర్భంగా డివిజన్ కనపర్తి కిరణ్ అధ్యక్షులు మాట్లాడుతూ....**

గత ప్రభుత్వాలు మైనార్టీ సంక్షేమాన్ని పూర్తిగా విస్మసించారని వివరించారు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మైనార్టీల పక్షపాతి అని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన 4 శాతం రిజర్వేషన్లు వల్ల ఎంతోమంది ముస్లిం విద్యార్థులు ఉన్నంత విద్యను అభ్యసించి ఉద్యోగ రంగాలలో రాణిస్తున్నారని గుర్తు చేశారు రంజాన్ మాసం పవిత్రత త్యాగం సహనం సేవా భావానికి ప్రతీక అని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మనిషిలో నియంత్రణ, పరస్పర గౌరవం సోదరభావం పెరుగుతాయని తెలిపారు సమాజంలో అన్ని మతాల వారు పరస్పర గౌరవంతో ఐక్యతతో జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు దేశంలో మత సామరస్యాన్ని కాపాడుతూ అందరూ కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సంబ్బడ వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు ఎమ్మెల్యే నేతృత్వంలో డివిజన్లో ప్రతి ముస్లిం కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు జన్ను రవీందర్. ఆరెల్లి వెంకటస్వామి. పుల్ల రవీందర్. పెద్దమ్మ నరసింహా రాములు.మేకల ఆనంద్. గొర్రె కిరణ్ కుమార్ పోతరాజు ప్రభాకర్. తాళ్ల మధు. గరిగే రాజు.బిగుళ్ల సురేష్.ఆసిఫ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనారిటీ ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ను తప్పక అమలు చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్








**అక్షరవిజేత,టేక్మాల్ :** విద్యార్థులకు మెనూ ను తప్పక అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు. శుక్రవారం టేక్మల్ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఆగ్రో సేవకేంద్రాన్ని ,గ్యాస్ గోదామును పరిశీలించారు. కేజీవీబీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీవీబీ పాఠశాలలో స్టోర్ రూమును,కిచెన్, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. కేజీవీబీ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెనూ తప్పక అమలు చేయాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, ఉచిత విద్యా, అందించాలని తెలిపారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆగ్రో సేవకేంద్రం లో పలు రికార్డులు, స్టాక్ వివరాలు పరిశీలించారు. రైతులకు అన్ని మందులు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, యూరియాను త్వరిత గతిన అందించాలన్నారు. గ్యాస్ వినియోగదారులు గ్యాస్ సమస్యపై చింతించాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా లో సరిపడ గ్యాస్ సిలిండర్లు ఉన్నాయన్నారు. గ్యాస్ సమస్యను సృష్టిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ పైన తాను నాయక్ 77వ వర్ధంతి వేడుకలు







భూస్వాములకు సింహ స్వప్నము కామ్రేడ్ తాను నాయక్

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** కార్యక్రమంలో తెలంగాణ జాగృతి గిరిజన సమాఖ్య బంజారా నాయకులు హాజరయ్యారు. వర్ధంతి వేడుకలను ఉద్దేశించి తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి భానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం అలుపెరగని పోరాటం సలిపిన యోధుడు కామ్రేడ్ నాయక్ బంజారా కమ్యూనిటీ లోనే మొట్టమొదటి కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్న కుటుంబం తాను నాయక్ ది సాయి ద రైతాంగ పోరాటంలో తాను నాయక పాత్ర ఎంతో కీలకమైనది ఒకపక్క కాసిం రాజ్వి సైన్యం గిరిజన తండాల పైన గ్రామాల పైన దాడులు చేస్తూ గొడ్డు గోదని చిత్రం చేస్తూ మహిళలపై అరాచకాలను చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ భూములు గుంజుకుంటున్న సందర్భంలో దేశముకు కడారి నర్సింగరావు దొర తాను నాయక్ ను మట్టు పెట్టాలని పథకం వేస్తున్నారు తండా యువకులను మహిళలను వృద్ధులను తండ మధ్యలో కూర్చోబెట్టి పైన వరిగడ్డి వేసి నిప్పు పెట్టి తగలబెట్టాలని చూస్తున్న సందర్భంలో తాను నాయక్ కాసిం రాజ్విని గర్జిస్తూ నా ప్రజలను ఏమైనా చేస్తే నీ అంతు చూస్తానని వారి ముందుకు వస్తాడు ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం మేరకు కానునాయకును కదారి నర్సింగరావు దొర ఆచూకీ కనిపెట్టి పట్టుకొని ఎడ్ల బండి చక్రాలకు కట్టేసి తుపాకులతో కాల్చుకుంటూ బండిని రాళ్లు గుట్టలు కంప చెట్లలో నుంచి ముందుకు ఎడ్లను కొడుతూ బండిని పోనిస్తూ ఉంటారు కామ్రేడ్ తాను నాయక్ శరీరం తూట్లు తూట్లుగా మాంసపు ముద్దలు రాలిపడుతూ ప్రాణాలు కోల్పోతాడు అంతం చేస్తే ఆ తండాల నుంచి గిరిజన యువకులు దళంలో చేరారని కమ్యూనిస్టు పార్టీ దరికి రారని ఈ ఘాతుకానికి పూనుకుంటారు తను నాయక చనిపోతూ కూడా కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి ఎర్రజెండా వర్ధిల్లాలి దున్నేవానికి భూమి అంటూ ప్రాణాలు దులుతాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వాములు దేశముక్కలు జర నుండి పది లక్షల ఎకరాల భూమిని విడిపించి ప్రజాపరం చేస్తారు ఈనాటి యువకులు తాను నాయక్ స్ఫూర్తిని పొంది ప్రజా సమస్యల పట్ల రాజీలేని పోరాటాలు చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు పోవాలని అన్నారు వెలుగుమట్ల బాధితులకు పూర్తిస్థాయి న్యాయం జరిగేంత వరకు 740 మందికి నిరుపేదలైనటువంటి వాళ్ళందరికీ అక్కడ వేసుకున్న ప్రతి గుడిసెకు పక్కా ఇండ్లు మంజూరు చేసి భూమి పట్టా ఇచ్చేంతవరకు తెలంగాణ జాగృతి వారి పక్షాన నిలబడుతుంది పాలకులతో కలపడుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోడ వీరన్న నాయక్ రమేష్ నాయక్ బంజారా సీనియర్ నాయకులు భీముడు నాయక్ భూక్యారాంబాబు నాయక్ రేఖ చౌహాన్ జాగృతి రాష్ట్ర కార్యదర్శి గుంటి సుందర్ జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ కార్యదర్శి వనం నాగేందర్ రాష్ట్ర నాయకురాలు అనిత చౌదరి వినోదాభాయ్ గణేష్ నాయక్ అరవింద నాయక్ శీను నాయక్ రమేష రామకృష్ణ వీరన్న రాంబాబు రాంబాబు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు ప్రముఖుల రంజాన్ శుభాకాంక్షలు



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నియమ నిష్ఠలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు కొనసాగించడం ఎంతో గొప్ప విషయమన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో కాలం వెళ్లదీయాలని, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస దీక్షలు, దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ముస్లిం సోదరులు, అదే స్ఫూర్తితో శనివారం నాటి ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ను కూడా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

# అలరించిన నల చక్రవర్తి నాటక ప్రదర్శన



**విజేత,రాయికోడ్ :** పరాభవ నామ సంవత్సరం(ఉగాది) ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో గురువారం నలచక్రవర్తి పౌరాణిక నాటకం మొదటి భాగాన్ని ప్రదర్శించారు, నాటకంలోని పాత్రధారులు తమ నటనతో ఆకట్టుకున్నారు, వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి నాటకంను ఆసక్తిగా తిలకించారు.

# ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

జ్యోతిబాపూలే బాలికల గురుకులంలో వైద్యారోగ్య శిబిరం సందర్శన



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు, క్రీడలు, ఇతర అంశాలపై చక్కగా దృష్టి సారించవచ్చని హితవు పలికారు. మాక్లూర్ మండలం దాస్ నగర్ వద్ద గల మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సందర్శించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను రోజువారీగా తరలించేందుకు వీలుగా స్వచ్ఛ ఆటోను పాఠశాలకు పంపాలని సంబంధిత అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు. గురుకులంలోని కిచెన్ ను, విద్యార్థినుల కోసం వండిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. నాణ్యమైన సరుకులు, తాజా కూరగాయలు వినియోగించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. వివిధ విభాగాల వారీగా విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, చక్కటి ఆరోగ్యం కోసం ఆకు కూరలు, తాజా కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా, వెంటనే నిర్వాహకుల దృష్టికి తీసుకురావాలని, అశ్రద్ధ చేయకూడదని అన్నారు. సరైన ఆహార నియమాలను పాటిస్తూ, తగినంత నిద్ర ఉండేలా చూసుకోవాలని, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని విద్యార్థినులకు మార్గనిర్దేశం చేశారు. ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా, వార్షిక పరీక్షలను ఆత్మవిశ్వాసంతో చక్కగా రాయాలని సూచించారు. బాలికల భద్రత, రక్షణ, ఆరోగ్యాల పరిరక్షణ విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని, బయటి వ్యక్తులు ఎవరూ పాఠశాల లోనికి రాకుండా గట్టి పర్యవేక్షణ చేయాలని పాఠశాల నిర్వాహకులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శ్వేత, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వప్న, వైద్యులు సందీప్, శశిధర్, అరవింద్ తదితరులు ఉన్నారు.

# గిరిజన బిడ్డలకు పార్టీలో మాట్లాడే హక్కు లేదా..? రామావత్ బాలు నాయక్



**విజేత, ఇబ్రహీంపట్నం :-** గత కొన్ని సంవత్సరాలగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గిరిజన బిడ్డగా పార్టీ గిరిజన మోర్చ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పని చేస్తూ గత ఎన్నికలలో పార్టీ కోసం పని చేసిన నాకు అభిప్రాయం తెలిపే హక్కు లేదు అనడం గిరిజన బిడ్డలను రాజకీయంగా తొక్కివేయాలనే చర్యగా భావిస్తున్నా... మొన్న జరిగిన ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికలలో పార్టీ నుండి పోటీచేసిన నేను మున్సిపల్ చైర్మన్ ఎన్నిక విషయంలో నా అభిప్రాయం తెలిపినందుకు నన్ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల మహేందర్ తెలపడం గిరిజన బిడ్డను రాజకీయంగా అణిచివేసే చర్యగా తెలుపుతూ పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం చేయాల్సిన అధ్యక్షుడు ఇలా పార్టీ కోసం పని చేసే వారిపై ఆరోపణలు చేస్తూ గిరిజనులను పార్టీకి దూరం చేయడం మమల్ని అవమానించడమే అని పార్టీని పార్టీ అభిప్రాయాన్ని గౌరవించని వారిపై తీసుకోవాల్సిన చర్యలు వాళ్ళ ఉనికి కోసం నన్ను సస్పెండ్ చేయడం దారుణం అని, సరైన కారణాలు లేకుండా వ్యక్తిగత కక్షతో నన్ను సస్పెండ్ చేయడం వెనక ఉన్న కారణాలు కూడా తెలపాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ మాట్లాడుతూ...పార్టీ ఆదేశాలను దిక్కరిస్తే ఎవరికైనా చర్యలు తప్పవు అన్నారు. బిజెపి పార్టీ జాతీయ పార్టీ అని పార్టీ అధిష్టానం సూచన మేరకు నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా పనిచేయాల్సి ఉంటుందని, సొంత నిర్ణయాలు, పార్టీ ఆదేశాలను ధిక్కరించడం, పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా ప్రవర్తించడం లాంటి కార్యకలాపాలు ఎవరు చేసినా పార్టీ అధిష్టానం సూచన మేరకు వారిపై కఠిన చర్యలు తప్పవని పార్టీ ఆదేశాలను ఉల్లంఘించిన రామావత్ బాలు నాయక్ ను శుక్రవారం పార్టీ నుండి సస్పెండ్ చేశామని తెలిపారు.

# నిరుద్యోగ నిర్మూలనకు జాబ్ క్యాలెండర్....

### టిడిపి పోలీట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి...



**విజేత,భీమవరం ;** భీమవరం నియోజవర్గ టిడిపి కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో భీమవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ప్రజల నుండి వినతి, అర్జీ పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో జగన్ నిరుద్యోగ యువత భవిష్యత్తు సర్వనాశనం చేశారని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డిఎస్సీ నోటిఫికేషన్ అమలు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలో 6,28,347 నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని 23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నారన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు భారీ ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం నిలబడిందన్నారు. ఏఎంసీ చైర్ పర్సన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు మాట్లాడుతూ ఉగాదినాడు విడుదల చేసిన జాబ్ క్యాలెండర్లో విద్య, పోలీస్ శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందని ప్రస్తుత జాబ్ క్యాలెండర్లో 3 వేల జూనియర్ లెక్చరర్స్ ఉద్యోగాలు కేటాయించి విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు పునాది వేశారన్నారు. ఏపీ కృష్ణబలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ ఉన్నత విద్యను బలోపేతం చేసేదిశగా విశ్వవిద్యాలయలలో 15 వేల అధ్యాపక పోస్టులను భర్తీ చేయనున్నారని తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ ద్వారా పరిపాలన విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1, గ్రూప్ -2 విభాగాలలో 600 ఉద్యోగాలు శాంతిభద్రతల కోసం ఒక వెయ్యి మంది పోలీస్ కానిస్టేబుళ్లు, 400 మంది ఎక్సైజ్ కానిస్టేబుల్స్ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం పచ్చ జెండా ఉపిందన్నారు. నోటిఫికేషన్ విడుదల నాటినుండి పరీక్షల నిర్వహణ ఫలితాల వెల్లడి నియామక ప్రక్రియ ముగిసే వరకు జాబ్ క్యాలెండర్లో గడువు పొందుపరిచి పారదర్శకతకు పెద్దపీట వేసినందు వల్ల అభ్యర్థులలో ఎటువంటి గందరగోళం లేకుండా పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక నైపుణ్య శిక్షణ పొందడానికి వెసులుబాటు కల్పించారని వెల్లడించారు. భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము చెల్లబోయిన గోవింద్ మాట్లాడుతూ ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు 30,607 డీఎస్సీ మరియు పోలీస్ కానిస్టేబుల్స్ ప్రభుత్వ ఉద్యోగాలు, ఎంఎస్ఎంఈల ద్వారా 2,46,906 మందికి ఉపాధి జాబ్ ఫెయిర్ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా1,46,627 మందికి ఉద్యోగాలు, పరిశ్రమల రంగంలో 95,174 మందికి ఉద్యోగాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లలో 64,035 ఉద్యోగాలు, ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలలో 13,866 మందికి ఉద్యోగ ఉపాధి, పర్యాటక రంగంలో 5,028 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగినది. భీమవరం, వీరవాసరం మండలాల టిడిపి ప్రధాన కార్యదర్శులు కోళ్ళ సీతారాం, వీరవల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, నాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జాబ్ క్యాలెండర్ ద్వారా యువత భవిష్యత్తుకు బంగారు బాట వేసి రాష్ట్రాన్ని శరవేగంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పులూరి చంద్రశేఖర్ చెరుకుపల్లి సంతోష్ కుమార్ ఎండి షబీనా తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు భీమవరం పట్టణ తెలుయువత అధ్యక్ష ఉపాధ్యాక్షులు గొలగాని రమేష్ చెరుకు తిరుపతిరావు మాజీ కౌన్సిలర్ బొక్కా చంద్రమోహన్ క్లస్టర్ ఇంచార్జ పాలా శ్రీరామదాసు ఆలయ ధర్మకర్తలు గంధం రాధాకుమారి పాల రామకృష్ణ వీరవల్లి ఉమా మహేశ్వరరావు టిడిపి నాయకులు ఎస్కే రబ్బాని ఎండి ఫిరోజ్ మల్లుల పరమేశ్వర రావు కోళ్ల చినసీతారాం నేదునూరి గంగాధర్ తిలక్ నల్లం గంగాధర్ గండి భూషణం యలమంచిలి శ్రీనివాస్ విన్నకోట వినాయక్ తుమ్మిడి సుబ్బారావు తిరుమలశెట్టి శ్రీనివాస్ మాచవరపు ప్రసాద్ కొరిపల్లి శ్రీనివాస్ పట్టాభి ఎస్కే రజియా బేగం గుల్లంకి శ్రీలక్ష్మి నియోజవర్గ ప్రజలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు గ్రామ, వార్డు కమిటీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువతకు ఉగాది కానుక జాబ్ క్యాలెండర్...



### ప.గో.జిల్లా టిడిపి అధ్యక్షుడు రామరాజు....

**విజేత,భీమవరం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగ ఉపాధి కల్పనే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందని పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తెలిపారు. జిల్లా టిడిపి కార్యాలయంలో మంతెన రామరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలో 6,28,347 నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని 23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకున్నారన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు భారీ ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం నిలబడుతుందన్నారు. జాబ్ క్యాలెండర్లో విద్య, పోలీస్ శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్స్ పోస్టు భర్తీ చేయడం జరిగిందని ప్రస్తుత జాబ్ క్యాలెండర్లో 3 వేల జూనియర్ లెక్చరర్స్ ఉద్యోగాలు కేటాయించి విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు పునాది వేశారన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసేదిశగా విశ్వవిద్యాలయలలో 15 వేల అధ్యాపక పోస్టులను భర్తీ చేయనున్నారని తెలిపారు. పరిపాలన విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1, గ్రూప్ -2 విభాగాలలో 600 ఉద్యోగాలు శాంతిభద్రతల కోసం ఒక వెయ్యి మంది పోలీస్ కానిస్టేబుళ్లు, 400 మంది ఎక్సైజ్ కానిస్టేబుల్స్ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం పచ్చ జెండా ఉపిందన్నారు. నోటిఫికేషన్ విడుదల నాటినుండి పరీక్షల నిర్వహణ ఫలితాల వెల్లడి నియామక ప్రక్రియ ముగిసే వరకు జాబ్ క్యాలెండర్లో గడువు పొందుపరిచి పారదర్శకతకు పెద్దపీట వేసినందు వల్ల అభ్యర్థులలో ఎటువంటి గందరగోళం లేకుండా పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక నైపుణ్య శిక్షణ పొందడానికి వెసులుబాటు కల్పించారని వెల్లడించారు. నేటి వరకు 30,607 డీఎస్సీ మరియు పోలీస్ కానిస్టేబుల్స్ ప్రభుత్వ ఉద్యోగాలు, ఎంఎస్ఎంఈల ద్వారా 2,46,906 మందికి ఉపాధి జాబ్ ఫెయిర్ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా1,46,627 మందికి ఉద్యోగాలు, పరిశ్రమల రంగంలో 95,174 మందికి ఉద్యోగాలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లలో 64,035 ఉద్యోగాలు, ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీలలో 13,866 మందికి ఉద్యోగ ఉపాధి, పర్యాటక రంగంలో 5,028 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగినది. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్ యువత భవిష్యత్తును సర్వనాశనం చేసిందని ఎన్డీఏ కుటమీ ప్రభుత్వంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, నాయుడు ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువత భవిష్యత్తుకు బంగారు బాట వేసి రాష్ట్రాన్ని శరవేగంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి ఉప్పులూరి చంద్రశేఖర్ భీమవరం టౌన్ టిడిపి ప్రధాన కార్యదర్శి చల్లబోయిన గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నేరుగా సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇచ్చిన రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాస్



**విజేత పోలవరం :** పోలవరం మండలం పోలవరం మరియు పట్టిసీమ, గూటల గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పేదలు మరియు మధ్య తరగతి కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేయడం సంతోషంగా కారమని తెలిపారు. నేరుగా లబ్ధిదారుల స్వగ్రామానికి వెళ్లి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది పోలవరం దాసరి ప్రభావతి 30,000 రూపాయలు ,గూటల గూడా వీరాజు 21,795 రూపాయలు , పట్టిసీమ మనరి సుబ్బారావు 87485రూపాయలు ,పోలవరం పుడం విశ్వేశ్వరరావు 93,365రూపాయలు,పోలవరం ర్యాలీ కృష్ణవేణి 31,278 రూపాయలు చెక్కులను ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుల మంగిన వెంకటరమణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కుంచె దొరబాబు, పాపోలు రత్తయ్య, నీటి సంఘం ప్రెసిడెంట్ పాదం ప్రసాద్, జనసేన మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని,టౌన్ ప్రెసిడెంట్ పోతుల శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ ఆకుల రాజా, పోలవరం మండల ఐ టీడీపీ అధ్యక్షులు కోడి శ్రీనివాస్, పోలవరం నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పిల్లి నాగరాజు, టిడిపి నాయకులు నల్ల రాంబాబు, గ్రామ కమిటీ పూడి సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జల్లేపల్లి పెద్దబ్బులు, టిడిపి నాయకులు, కొవ్వాడ సత్యనారాయణ. గ్రామ కమిటీ అధ్యక్షులు ఏనుగుల శ్రీను ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం లో నెరవేరిన సొంత ఇంటి కల

### మహేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశాలు చేసిన ఎంపీడీవో శైలజా రెడ్డి,





**విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో మహేశ్వరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శైలజ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల గృహ నిర్మాణ ఏఈ వెంకటేశ్వర్లు. అసిస్టెంట్ ఏఈ చైతన్య .మహేశ్వరం గ్రామపంచాయతీ కార్యదర్శి సుజాత. గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్. తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్. మహేశ్వరం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గడగూటి హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. గ్రామపంచాయతీ సభ్యులు కాకి పరమేష్ ముదిరాజ్. స్వర్ణ గంటి సంజీవ. కడేమోని ప్రభాకర్. ఆకుల వీరు బాబు. అవుల కాడి శ్రీశైలం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్లగారి చందు. గ్రామ యువకులు బొమ్మనమైన మహేష్ బాబు. గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ రాజు నాయక్. సిబ్బంది దానప్ప గారి లక్ష్మణ్. పేయ్యాల కుమార్. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు షేక్ సమీనా బేగం. మొలగాని పద్మ జానకిరామ్. అనురాధ సామయ్య. ఎలగమౌని లక్ష్మి రాజు.తదితరులు పాల్గొన్నారు,

# విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణి



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఉగాది పర్వదిన ఉత్సవాలలో భాగంగా బెల్లంపల్లి పట్టణంలో రామాటాకీస్ చౌరస్తా, రాజీవ్ కాంప్లెక్స్ దగ్గర ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి మునిసిపల్ చైర్మన్ దావ స్వాతి-రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై నారికేల సమర్పణతో కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా చెర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ, సంతోషాలు కలిగి, అభివృద్ధి సాధించాలని, బెల్లంపల్లి పట్టణం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఉగాది శుభాకాంక్షలు తెలియచేస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన పండుగలు మరింత శోభాయమాణంగా ఆనందం ద్విగుణీకృతం అవుతాయని కార్యక్రమం నిర్వాహకులకు అభినందనలు తెలియచేసారు. పర్వదినం సందర్భంగా వారి అమూల్యమైన సమయం కేటాయించి కార్యక్రమం విజయవంతం చేసిన, సేవలో పాలుపంచుకున్న అందరికి పేరుపేరునా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు అకెనపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జన్నం సత్యనారాయణ, కోశాధికారి శ్రీరామోజు లక్షణ్ చారీ కృతజ్ఞతలు తెలియచేసారు. వారితో పాటుగా వార్డు కౌన్సిలర్స్ మేడి పున్నం చంద్రు, బేతి శ్రావణ్, నిచ్చకోళ వంశీ, రాంమూర్తి, నాయకులు నీలికృష్ణ, పోలు శ్రీనివాస్, జలెందర్ సింగ్, బండారి ప్రవీణ్ కుమార్, రేగుంట రాజలింగు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నేడు నాగసానిపల్లిలో శ్రీ ఉమాకేదారీశ్వర క్షేత్రం 43 వ వార్షికోత్సవం

### హాజరుకానున్న పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి





**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని నాగసానిపల్లిలో కొలువుదీరిన శ్రీ ఉమాకేదారీశ్వర క్షేత్రం 43 వ వార్షికోత్సవం శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు సంతాయిపేట రాజశేఖర్ శర్మ తెలిపారు. పరమహంస పరివ్రాజకచార్యులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారి ఆశీస్సులతో ఆలయ వార్షికోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శనివారం ఉదయం 6 గంటల నుండి 10 వరకు మంటప ప్రవేశం, పుణ్యాహవచనం,10 నుండి మధ్యాహ్నం 1 వరకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, సామూహిక సత్యనారాయ స్వామివ్రతాలు, కుంకుమార్చన,మంగలహారతి,మంత్రపుష్పం,మహనైవేద్యం,తీర్థ ప్రసాద వితరణఉంటుందన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు.శ్రీ ఉమాకేదారీశ్వర భక్త బృందం, స్వామివారి శిష్యబృందం,భక్తులు, గ్రామ ప్రజల సహకారంతో ఆలయ వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు పెద్దఎత్తున ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అర్చకులు రాజశేఖర్ శర్మ విజ్ఞప్తి చేశారు.

# జవహర్ నవోదయకు అర్హత సాధించిన విద్యార్థులకు ఘనం సత్కారం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** జవహర్ నవోదయకు అర్హత సాధించిన విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘనంగా సత్కారం చేశారు. మంచాల మండలం ఆగపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు బంగారిగల్ల అభినయ, చెరుకూరి గౌతమ్ వర్మ, జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చి 6వ తరగతి నుండి ఇంటర్ వరకు కేంద్రప్రభుత్వ ఆధీనంలోని సిబిఎస్ఇ సిలబస్ ద్వారా వసతితో కూడిన ఉచితవిద్యను పొందనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ... జవహర్ నవోదయ గచ్చిబౌలి విద్యాలయంలో గల 80 సీట్లకు గాను జరిగిన పోటీ ప్రవేశ పరీక్షలో 20 మంది బాలికలు, 60మంది బాలురకు అవకాశం ఉండగా ఆగపల్లి గ్రామంలోని ఎంపియూపిఎస్ పాఠశాలలో చదువుతున్న అభినయ, గౌతమ్ వర్మ నవోదయలో సీట్లు సాధించడం మా పాఠశాలకు గౌరవంగా ఉందన్నారు. జవహర్ నవోదయ విద్యాలయంలో సీట్లు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు స్థానిక న

# ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసి రోడ్ల ప్రారంభం



**విజేత మరిపెడ:-** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో గుర్రప్ప తండా గ్రామపంచాయతీలో డోర్నకల్ పార్లమెంట్ సభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ కృషి ద్వారా 20 లక్షల రూ/- ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మంజూరైన ఈ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు శుక్రవారం గ్రామ సర్పంచి జాటోత్ శరత్ మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామ అభివృధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ రామన్న, చంద్రకళ, రూప్ల, రమాదేవి, ఉప సర్పంచ్ ఉమా కిషన్, గ్రామ పెద్దలు రమేష్, హేమ వేంకన్నా, వేంకన్నా, సక్రం, మంగీయా, కూన, హరికిషన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వేంకన్నా, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో బీసీలకు అన్యాయం

### రూ.3. 24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12, 511 కోట్ల రూపాయలేనా ??

### ఇదెక్కడి సామాజిక న్యాయం

### వేముల మహేందర్ గౌడ్



**విజేత మొగుళ్ళ పల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో బీసీలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, రూ.3.24 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్ల రూపాయలను కేటాయించి బీసీలను తీవ్రమైన అన్యాయానికి గురి చేసిందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆవేదనను వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్లను కేటాయిస్తామని ఎన్నికల ముందు హామీనిచ్చి నేడు రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పి బీసీలను నట్టేట్ట ముంచిందని మండిపడ్డారు. శుక్రవారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3.24 లక్షల కోట్ల బడ్జెట్ లో బీసీలకు కేవలం రూ.12,511 కోట్లు మాత్రమే కేటాయించారని, ఇదెక్కడి సామాజిక న్యాయమని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు కేవలం ఇంత తక్కువ బడ్జెట్ ఏ మూలకు సరిపోతుందన్నారు. బీసీ సబ్ ప్లాన్, బీసీ కార్పొరేషన్ల ఊసే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్ ను సవరించైనా బీసీలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కలకు మహేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# భగవతి ఎంటర్ ప్రైజెస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు..



**విజేత,భీమవరం ;** భీమవరం పట్టణం విద్య, వైద్య, వ్యాపార రంగంలో ఎంతో అభివృద్ధి సాధిస్తుందని, ఎన్నో కార్పోరేట్ సంస్థలు తరలి వస్తున్నాయని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం విస్సాకోడేరు వంతెన వద్ద శుక్రవారం భగవతి ఎంటర్ ప్రైజెస్ ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. అన్ని రకాల ఎలక్ట్రికల్ అండ్ శానిటరీ ఐటమ్స్ ఒకే చోట లభించే విధంగా భగవతి ఎంటర్ ప్రైజెస్ ను ప్రారంభించడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో ఏవిఆర్ సభాపతి, ఏవీ కృష్ణారావు, రాజేష్ స్టీల్ ప్రకాష్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, చందన్ సింగ్, పుల రామ్ జీ, ఆకుల కృష్ణ, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన ఓల్డ్ బోయినిపల్లి బీజేపీ నేతలు



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదినాన్ని ఓల్డ్ బోయినిపల్లి డివిజన్‌లో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్‌లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి, రమేష్, హర్జిత్ సింగ్, రవికుమార్, వరుణ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడికి నీడ ఇందిరమ్మ ఇళ్ల పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

గృహప్రవేశాల కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ మాదిగ

కల్వకోలు గ్రామంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా నెరవేరిన సొంత ఇంటి కల





**విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి, మండల ఇంచార్జ్ ఎస్సీఆర్పి,ఏపీఎం, సురేష్, ఎంజైరేగ్స్ ఈసీ ఆదిత్య పాల్గొని లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శ్రీనివాస్,వార్డ్ సభ్యులు తిరుమల యాదయ్య,శిరీష,మహేందర్,కొండని గీత మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వం అందించిన ఇండ్లతో సంతోషం వ్యక్తం చేస్తూ,తమ కుటుంబాలకు సురక్షిత నివాసం కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి,కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఉగాది పండుగ సందర్భంగా వార్డ్-2 రసూల్‌పురాలో ఉగాది పచ్చడి పంపిణీ



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఉగాది పండుగ సందర్భంగా వార్డ్-2 రసూల్‌పురా పరిధిలో పలు ప్రాంతాల్లో భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మార్కండేయ ఆలయం, అర్జున్ నగర్, కట్టమైసమ్మ దేవాలయం, కృష్ణా నగర్ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగాది పచ్చడిని స్వీకరించారు. పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, నూతన సంవత్సరాన్ని ఆనందంగా ఆరంభించాలనే సందేశాన్ని నాయకులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుమార్ ముదిరాజ్, దేవళ్లపల్లి శ్రీనివాస్, శ్యామ్ రెడ్డి, నర్సింహ, ప్రవీణ్, మల్లేష్, నాగేష్, గణేష్, దేవరాజ్, మహేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్

వెంటనే అమలు చేయాలి.... బిజెపి నియోజకవర్గం కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి





**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల శాఖ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మోరేవేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కల్లబొల్లి మాటలతో ఆరోగ్యారెంటీల హామీలతో అధికారంలోకి వచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ అట్టి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అన్ని మండల కేంద్రాలలో తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం కోసం పోతే 12 :30 వరకు కూడా తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఆర్ఐ సీనియర్ అసిస్టెంట్ కార్యాలయంలో ఎవరు అందుబాటు లేకపోగా కనీసం అక్కడ ఉన్నటువంటి సిబ్బందికి కూడా వినతిపత్రం ఇస్తామంటే ఎవరు స్పందించకపోవడం జరిగింది వెంటనే తాసిల్దార్ గారికి ఫోన్ కాలు చేయగా ఫోను లిఫ్ట్ చేయలేదు అట్టి నిర్లక్ష్యంగా విధుల పట్ల వ్యవహరించినటువంటి తాసిల్దారును వెంటనే సస్పెండ్ చేయాలని బిజెపి మొగులపల్లి మండల శాఖడిమాండ్ కాళీ కుర్చీకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారెంటీ ల పేరుతో అనేక వాగ్దానాలు చేసింది ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఈ పథకాలు పూర్తిస్థాయిలో అందడం లేదు కేవలం కల్లబొల్లి మాటలతో మాటల గ్యాలరీ చేసి నమ్మించిన కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేసినట్లయితే వెంటనే గద్ద దిగాలని ఎన్నికల ముందు రైతులకు ఇచ్చినటువంటి రెండు లక్షల రుణమాఫీని అందరికీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా మహాలక్ష్మి పథకం నెలకు 2500 ఆర్థిక సాయం అందజేయాలని రైతుబంధు పథకం ఎన్నికల ముందు ఎకరాకు 15000 చొప్పున ఇస్తానని చెప్పి వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు మూడుసార్లు ఎగ్గొట్టి ఇప్పటివరకు కూడా పంట చివరి దశకు వచ్చినా కూడా యాసింగి రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ కాకు పోవడం సిగ్గుచేటని అన్నారు వెంటనే రైతులందరికీ రైతు భరోసా జమ చేయాలనే డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇల్లు అర్హులైనటువంటి వారందరు కూడా ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిగ్రీ చేసినటువంటి విద్యార్థులు అందరికీ కూడా స్కూటీ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు పెన్షన్ దారులందరికి కూడా ఆసరా పెన్షన్ 4000 వికలాంగు పెన్షన్ 6000 ఇచ్చినటువంటి హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కుమ్మరి సారయ్య పోతుగలు సర్పంచి ఎలిగేటి తిరుపతి దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజ మండల ప్రధాన కార్యదర్శి అరికాంతపు కృష్ణారెడ్డ జిల్లా నాయకులు బండారు రవీందర్ ఉపసర్పంచులు బత్తిని శ్రీధర్ రవి గుర్రం రమేష్ జిల్లా నాయకులుబండార్ రవీందర్ పులి వెంకట్ రెడ్డిజిల్లా కౌన్సిల్ మెంబర్ పెల్లి మల్లారెడ్డి సమోజిభాస్కర్ మండల ఉపాధ్యక్షులు రాష బిక్షపతి బండారు తిరుపతి మండల నాయకులు ఊరుగొండ ఓదేలు తదితరులు పాల్గొన్నారు

# కళ్ల దానం చేసి ఇద్దరికి వెలుగు నింపిన లింగంపల్లి వర్షిత





**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని సుభాష్ నగర్‌కు చెందిన లింగంపల్లి వర్షిత మరణానంతరం ఆమె కళ్లను దానం చేయడం ద్వారా మరో ఇద్దరికి వెలుగు నింపారు. వర్షిత తల్లిదండ్రులు లింగంపల్లి శ్రీనివాస్, లావణ్య తమ కుమార్తె కళ్లను హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్, 6వ వార్డు కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి వర్షిత ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి బాధలో భాగస్వామ్యం అవుతూ, తీసుకున్న ఈ గొప్ప నిర్ణయాన్ని అభినందించారు. ఇలాంటి మహోన్నత నిర్ణయాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, మరింత మంది కళ్ల దానం చేయడానికి ముందుకు రావాలని వారు కోరారు. వర్షిత కుటుంబం చూపిన మానవతా విలువలు అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లో నిరుపేదలకు స్థిర నివాసం

ఆకన్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమం





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం ఆకన్ పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు కాట్రవత్ రోజా కొత్త ఇంటిలోకి గృహప్రవేశం చేసి, కుటుంబ సభ్యులతో ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కాట్రవత్ జ్యోతి, ఉప సర్పంచ్ పులిజాల కవిత ప్రధానంగా హాజరై, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేదలకు ఇళ్లు కల్పించడం గొప్ప విషయమని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ప్రణాళిక వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేదలకు స్థిర నివాసం కల్పించడం లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అవాజిగారి వెంకట్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోల్లెపాక సంజీవ, కాట్రవత్ ప్రభు, కావాలి రమేష్, కాట్రవత్ చిట్టిబాయి, బోల్లెపాక బాలమణి పాల్గొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర కృష్ణయ్య, మహిళ సంఘం అధ్యక్షురాలు కమలమ్మ కూడా హాజరై లబ్ధిదారురాలికి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట్రవత్ వీరెందర్, చాకలి లక్ష్మణ్, రాము, శివ, శ్రీనివాస్, వెంకటేశ్, రాములు, నర్సింహా, పులిందర్, గంధ్య , విజేందర్ తదితరులు పాల్గొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో సహకారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై, కొత్త ఇంటి గృహప్రవేశాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# మోపాల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సీపీ





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మోపాల్ పోలీస్ స్టేషన్ ను పోలీసు కమిషనర్ సాయిచైతన్య తనిఖీ చేశారు. నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మోపాల్ పోలీస్ స్టేషన్ లో రికార్డుల నిర్వహణ, ఫిర్యాదుల పరిష్కారం, భద్రతా చర్యలు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహిస్తూ, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖ పనితీరును మెరుగుపరచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ఉందని తెలిపారు. పోలీస్ సిబ్బంది ప్రజలతో మరింత స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు సంబంధించినటువంటి బోలెరో వాహనం, పెట్రోలింగ్ వాహనంల పనితీరును క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. పెట్రోలింగ్ వాహనంలో ఏర్పాటు చేసినటు వంటి ఫస్ట్ ఎయిడ్ కిట్ సామాగ్రి తనిఖీ చేసి, ఎల్లప్పుడూ కండిషన్ లో ఉంచుకోవాలని తెలిపారు. ఆ కార్యక్రమంలో నిజామాబాద్ సౌత్ రూరల్ ఇన్స్ పెక్టర్ ఎన్. సురేష్ కుమార్, ఎస్సై సుస్మిత, సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లీంలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన సీపీ



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని ముస్లీం సోదరులకు సీపీ సాయిచైతన్య రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లప్పుడు ప్రజలు, పోలీస్ సిబ్బంది స్నేహపూర్వకంగా , సోదరభావంతో మెలిగి అందరూ వారి వారి కుటుంబసభ్యులతో, సుఖ సంతోషములతో వర్ధిల్లి సమాజంలో శాంతి స్థాపనకు అందరు కృషి చేయాలని అన్నారు.

# గ్యాస్ గోదాం ను తనిఖీ చేసిన తహసిల్దార్ జాలి సునీతరెడ్డి






**విజేత:మొగుళ్ళపల్లి :** ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్ లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు జరుపుతున్న యుద్ధంలో భాగంగా భారతదేశంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశానుసారం మొగుళ్లపల్లి మండల తహసీల్దార్ జాలీ సునీతా రెడ్డి, ఎస్ఐ ముప్పు సురేష్ లు మండల కేంద్రంలోని స్వయంప్రభ భారత్ గ్యాస్ ఏజెన్సీని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని స్టాక్, రిజిస్టర్, పంపిణీ స్లిప్ లు మరియు గోదాంను తనిఖీ చేశారు. గ్యాస్ పంపిణీకి సంబంధించిన పలు సూచనలను భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు ఇచ్చారు. అనంతరం తహసీల్దార్ జాలీ సునీతా రెడ్డి మాట్లాడారు. మండలంలోని గ్యాస్ వినియోగదారులు అధైర్య పడోద్దన్నారు. గ్యాస్ బుకింగ్ చేసుకున్న వెంటనే సిలిండర్ డెలివర్ అవుతుందన్నారు. కొందరు సోషల్ మీడియాలో గ్యాస్ కొరతను సృష్టిస్తూ..ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఫేక్ మెసేజీలను ప్రజలు నమ్మవద్దన్నారు. గ్యాస్ ఏజెన్సీ డీలర్లు గ్యాస్ సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గా పుల్లన్నగారి ప్రశాంత్ రెడ్డి నియామకం

ప్రశాంత్ ను అభినందనలతో ముంచెత్తిన కాంగ్రెస్ లీడర్స్-అభిమానులు



**విజేత,పాపన్నపేట :** మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా పుల్లన్నగారి ప్రశాంత్ రెడ్డి (పాపన్నపేట- మల్లంపేట) నియామకాన్ని ఆమోదిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్(పిసిసి) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీచేశారు. ప్రశాంత్ రెడ్డి ని కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పెద్దయెత్తున కల్సి అభినందనలు తెలిపారు. ప్రశాంత్ రెడ్డి నియామకానికి కృషి చేసిన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు కు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రశాంత్ రెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాభినందనలు తెలిపారు.

# తెలంగాణ బడ్జెట్లో బీసీలకు అన్యాయం..

తెలంగాణ రాజ్యాధికారి పార్టీ మొగుళ్ల పల్లి మండల అధ్యక్షులు బో నగిరి రాజేష్ పటేల్..



**విజేత:మొగుళ్ళపల్లి :** తెలంగాణ బడ్జెట్‌లో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడు బోనగిరి రాజేష్ విమర్శించారు. రూ. 3,24,234 కోట్ల బడ్జెట్‌లో కేవలం రూ. 12,511 కోట్లే బీసీలకు కేటాయించారని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఏటా రూ. 20 వేల కోట్ల కేటాయింపు ఉండాల్సిందని, కానీ ప్రభుత్వం ఆ హామీని అమలు చేయలేదని పేర్కొన్నారు. బీసీ సబ్ ప్లాన్‌తో పాటు కార్పొరేషన్లకు ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం సామాజిక న్యాయానికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు.

# రైతులకు ప్రజలకు అనూకులమైన బడ్జెట్

## తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై ప్రభుత్వ సలహాదారు అలీ ప్రశంసలు



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు,ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. సామాజిక న్యాయాన్ని బలపరుస్తూ?ముఖ్యంగా మైనారిటీలు,వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. శుక్రవారం 2026-27 ఆర్థిక సంవత్సరానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క సమర్పించిన బడ్జెట్‌ను ఆయన ప్రశంసించారు. మైనారిటీల సంక్షేమానికి రూ.3,769 కోట్లు కేటాయించడం పట్ల షబ్బీర్ అలీ స్వాగతం పలికారు. ఇది వారి సమగ్ర అభివృద్ధి, సమాన అవకాశాల పట్ల ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. మైనారిటీ మహిళలకు 10,000 కుట్టు యంత్రాల పంపిణీ, 4,655 మంది మైనారిటీ యువతకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ వంటి కార్యక్రమాలు ఆర్థిక స్వావలంబనను పెంపొందించడంలో, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. బడ్జెట్‌లో మైనారిటీలను సంక్షేమ ప్రణాళికల కేంద్రంగా ఉంచి విద్య, వ్యాపారాభివృద్ధి, ఆర్థిక స్వతంత్రతపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకానికి రూ.6,000 కోట్లు కేటాయించడం పట్ల కూడా ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, ఇతర వర్గాల యువతకు ఆర్థిక సహాయం అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని అన్నారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ ?యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 105 పాఠశాలలు ఏర్పాటు చేయబడుతున్నాయని, అందులో 79 పాఠశాలలకు అనుమతులు లభించగా 44 చోట్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇది అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, నైపుణ్య ఆధారిత విద్యను అందిస్తుందని అన్నారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమానికి రూ.36,000 కోట్లకు పైగా కేటాయించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో ఎస్సీలకు రూ.11,784 కోట్లు, ఎస్టీలకు రూ.7,937 కోట్లు, బీసీలకు రూ.12,511 కోట్లు కేటాయించడం సామాజిక న్యాయం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల విడుదలతో పాటు విద్య, నైపుణ్యాభివృద్ధి,ఉపాధి కార్యక్రమాల విస్తరణ ద్వారా చారిత్రక అసమానతలను తగ్గించి, వెనుకబడిన వర్గాలకు ప్రయోజనాలు చేరేలా చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ప్రశంసిస్తూ ఈ బడ్జెట్ సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతుల్యతను సాధించిందని, రైతులు, బలహీన వర్గాలు, యువతకు ప్రాధాన్యతనిచ్చిందని అన్నారు. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌కు అనుగుణంగా సమగ్ర పాలనకు కొనసాగింపు అని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.

# తల్లి పేరనున్న భూమిని సమానంగా పంచాలి




అన్నదమ్ముల సమస్యలోకి పొంగులేటిని, దయాకర్‌రెడ్డిని లాగొద్దు

తండ్రి పేరనున్న భూమిని కాజేసేందుకు యత్నం

మీడియా సమావేశంలో కొప్పుల రమేష్ అన్నదమ్ములు

**విజేత ఖమ్మం ప్రతినిధి :** తల్లి పేరనున్న భూమిని ఆమె ఐదుగురు కొడుకులకు సమానంగా పంచాలని వారసులు కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో కొప్పుల రమేష్, కొప్పుల నాగేశ్వరరావు, కొప్పుల జనార్దన్, కొప్పుల జైపాల్, కొప్పుల నాగేశ్వరరావు తండ్రి జైపాల్ కోరారు. ఖమ్మం రూరల్ మండలం మంగళగూడెంకు చెందిన వారు మీడియాతో మాట్లాడుతూ తీర్థాల రెవెన్యూలోని760 సర్వే నెంబర్‌లో కొప్పుల పేరమ్మ పేరు మీద ఉన్న 4.13 కుంటలు వట్నట్ట భూమిని కొప్పుల రామారావు తన భార్య సుధారాణి పేరు మీద, ఎకరం ఒక కుంట మాగాణిని అతని కొడుకు ప్రఫుల్లకుమార్ పేరు మీద దొంగతనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తెలిపారు. ఇది తెలుసుకున్న రామారావు తల్లి వీరమ్మ దానిని రద్దు చేయించి, తన ఐదుగురు కొడుకులకు సమానంగా పంచాలని వీలునామా రాసిందని, అఫిడవిట్‌లో పేర్కొందని తెలిపారు. కొప్పుల పుల్లయ్య పేరు మీద ఉన్న 5 ఎకరాల 32 కుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు రామారావు యత్నిస్తున్నాడని ఆరోపించారు. ఇది అన్నదమ్ముల, పాలెభాగాల సమస్య అని అన్నారు. ఇందులోకి అనవసరంగా మంత్రి పొంగులేటిని, ఆయన క్యాంప్ ఆఫీస్ ఇన్‌ఛార్జి దయాకర్‌రెడ్డిని లాగుతున్నారని, ఇది సరి కాదని పేర్కొన్నారు. తమ సమస్యకు, పొంగులేటికి, దయాకర్‌రెడ్డికి సంబంధం లేదని స్పష్టం చేశారు. మంత్రి అంటే గిట్టని వారు కొప్పుల రామారావు, జగదీష్‌తోటి రాజకీయంగా పూయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. తమ సమస్యను తామే పరిష్కరించుకుంటామన్నారు. దీనికి రాజకీయం పూయవద్దని సూచించారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీ.ఆర్.ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత నామ

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పవిత్ర రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రంజాన్ నెలకు ఉన్న ఆధ్యాత్మిక ప్రాధాన్యతను వివరించారు. రంజాన్ మాసం త్యాగం, నియమం, సేవా భావానికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు పాటిస్తూ ఈ పవిత్ర మాసం మనిషిలో సహనం, కరుణ, పరస్పర గౌరవాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీ సంక్షేమం కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి, ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం కట్టుబడి పని చేశారని ఈ సందర్భంగా నామ తెలియజేశారు. ముఖ్యంగా ముస్లిం సమాజం ఆర్థికంగా, విద్యా పరంగా వృద్ధి సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలిపారు. షాదీ ముబారక్ పథకం ద్వారా పేద ముస్లిం కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించినట్లు, మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించినట్లు వివరించారు. అలాగే మైనార్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యా సహాయం, వృత్తి ఆధారిత శిక్షణ కార్యక్రమాలు అమలు చేసినట్లు తెలిపారు. డ్రైవర్ ఎంపవర్మెంట్ (ఓనర్ కమ్ డ్రైవర్) పథకం కింద సబ్సిడీతో మైనారిటీ కార్పొరేషన్ ద్వారా యువతకు కార్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా తాను ఎంపీ గా గెలిచిన రెండు సార్లు కూడా 15వ, 17వ లోక్ సభల్లో మైనార్టీల సమస్యలు పైన మాట్లాడటం తో ముస్లిం రిజర్వేషన్స్ విషయమై నాటి కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన తీర్మానం ఆమోదించాలని పార్లమెంట్ సాక్షిగా పోరాటం చేసానని నామ గుర్తు చేసారు. నాటి బీఆర్ఎస్ పాలన లో మసీదుల అభివృద్ధి, దర్గాల సంరక్షణ, హజ్ యాత్రికులకు సౌకర్యాలు కల్పించడం వంటి చర్యలు తీసుకున్నారని నామ పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణుల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని నామ తెల్పడంతో పాటు రంజాన్ పర్వదినం ప్రతి ఇంట ఆనందం, ఆరోగ్యం, శాంతి, సంపద, శుభ ఫలితాలు నింపాలని నామ ఆకాంక్షించారు.



# 'అల్లాహు అక్బర్' 'అల్లాహు అక్బర్'







**విజేత ఖమ్మం ప్రతినిధి :** సహరీ, ఇఫ్తార్, ఖురాన్ పఠనం, తరావీహ్ నమాజు సలతో సహనశీలత, కృతజ్ఞతాభావం కలుగుతాయి. మండే ఎండల్లో రోజా పాటించడాన ఆకలిని తట్టుకునే సహనం అలవడుతుంది. 'ఓ అల్లాహ్ ఇదంతా నీ కృపాకటాక్షాలతోనే సాధ్యం, నీరు వేలవేల కృతజ్ఞతలు.అంటూ 'అల్లాహు అక్బర్' నినాదాన్ని బిగ్గరగా పఠిస్తూ ఈద్గాహ్‌కు చేరుకుంటారు. 'తఖబ్బలల్లాహు మిన్నా వ మిన్ కుమ్. అంటూ వేడుకుంటారు. రంజాన్ ఆరాధనలను అల్లాహ్ స్వీకరించాలనే విన్నపం అది. నెల రోజుల రంజాన్ ఉపవాసాలు దిగ్విజయంగా పూర్తిచేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపే శుభసందర్భమే ఈదుల్ ఫిత్ర పర్వదినం. ఈద్గాహ్ మైదానానికి చేరుకుని అల్లాహ్ ఘనతను చాటిచెప్పే ముస్లిముల హృదయాలు పులకించిపోతాయి. 'ఓ అల్లాహ్ ! మేము 30 దినాలు పాటించిన రంజాన్ రోజాలు, నమాజులు, సహరీ, ఇస్తారు అన్నీ నువ్వు పెట్టిన భిక్షే అంటూ ఆనంద బాష్పాలు రాల్చే శుభఘడియలు. రంజాన్ నెలలో అల్లాహ్ కు ఇచ్చిన వాగ్దానాలు మిగిలిన పదకొండు నెలలూ ఆచరణకు నోచుకోవాలని ఆశిస్తారు. ఈ స్ఫూర్తి ఎప్పటికీ కొనసాగించే భాగ్యాన్ని ఇవ్వమని విన్నవించుకుంటారు. రెండు రకాల షుక్రానా నమాజు చేస్తారు. ఈ రంజాన్ నుంచి మళ్లీ వచ్చే రంజాన్ వరకూ స్వర్గాన్ని ఉపవాసకుల కోసం ముస్తాబు చేస్తారు. అలాంటి పండుగను మరోసారి ఇచ్చినందుకు అల్లాహ్ కు షుక్రియా తెలియజేస్తారు. రంజాన్ ప్రత్యేక రోజుల్లోనే కాదు.. ఏడాదంతా ఇలానే జీవించేలా ఆశీర్వదించమని అల్లాహ్‌ను వేడుకుంటారు. "నెలంతా ఎన్ని ఆరాధనలు, మరెన్ని పుణ్యకార్యాలు నిర్వహించినా వాటిపట్ల మాకు రవ్వ గర్వం కలగకూడదు. పాటించిన ఉపవాసాలు, పఠించిన ఖురాన్, రాత్రి వేళల్లో నిద్రను త్యాగంచేసి ఆచరించిన నమాజులు, జకాత్, ఫిత్రా దానాలను కారుణ్యంతో స్వీకరించు ప్రభూ! మా శ్రమకు తగ్గ ప్రతిఫలాన్ని 'ప్రసాదించు' అని వేడుకుంటారు. నమాజు తర్వాత ఒకరికొకరు 'ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు చెప్పుకుంటారు. పరస్పరం ఆలింగనం చేసుకుని ప్రేమను చాటుకుంటారు.

**అందరి పండుగ**

ఈదుల్ ఫిత్ర పండుగ నాడు ముస్లిమ్ లందరూ తమ స్థాయికి తగినట్లు ఉన్నంతలో గొప్పగా వేడుక చేసుకుంటారు. ఇంటిల్లి పాదీ కొత్తబట్టలు ధరించడం, అత్తరు పరిమళాలను పులుము కోవడం ప్రవక్త సంప్రదాయంగా భావిస్తారు. షీర్ ఖుర్మా పాయసాన్ని దగ్గరి బంధువులు, మిత్రులు, ఇరుగుపొరుగు వారికి అందించి ఆత్మీయతను చాటుకుంటారు. తమకు అల్లాహ్ అనుగ్రహించిన భాగ్యాలను అందరితో పంచుకోవాలన్నది ప్రవక్త – బోధన పిత్రా, జకాత్ దానాలతో నిరుపేదలు సైతం పండుగను సంతోషంగా చేసుకుంటారు. కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఫిత్రా దానాన్ని లెక్కించి పేదలకు పంచాలన్న ప్రవక్త సూక్తిని పాటిస్తారు. ఇవ్వదగిన స్థితిలో ఉండి కూడా ఫిత్రా చెల్లించకపోతే ఉపవాసాలు అల్లాహ్ స్వీకరణకు నోచుకోవు అన్నది ప్రవక్త హెచ్చరిక.

# ప్రభుత్వ భూమిలో స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటు చేయాలి ఆకుల సతీష్



**అక్షర విజేత,కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం పరిధిలోని సర్వే నంబర్ 307 ప్రభుత్వ భూమి పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్థానిక నాయకుడు ఆకుల సతీష్ అభినందించారు. ఈ ప్రాంతంలో మొత్తం 317 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖలకు సుమారు 265 ఎకరాలు కేటాయించిన విషయం తెలిసిందే.అయితే, మిగిలిన భూమిని స్థానిక ప్రజల అవసరాలకు వినియోగించాలని ఆకుల సతీష్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా కుత్బుల్లాపూర్, ప్రగతి నగర్, నిజాంపేట్, దుండిగల్ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు సరైన క్రీడా మైదానం లేకపోవడం వల్ల యువతకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.యువత ఆరోగ్యాభివృద్ధి, క్రీడా ప్రోత్సాహం, శారీరక మరియు మానసిక వికాసం కోసం సర్వే నంబర్ 307లో కనీసం 20 ఎకరాలను క్రీడా స్టేడియం కోసం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై ఇప్పటికే గత నెలలో కుత్బుల్లాపూర్ ఎమ్మార్వోకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.తాజాగా ఈ డిమాండ్‌ను మరింత బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించగా, ఆయన ఈ అంశంపై కలెక్టర్‌తో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.స్థానిక యువత మరియు క్రీడాభిమానులు ఈ ప్రతిపాదనపై ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి క్రీడా స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటే, ప్రాంతీయ క్రీడా అభివృద్ధికి ఇది పెద్ద ఊతంగా నిలుస్తుందని అభిప్రాయపడుతున్నారు.

# ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేసిన బాణాల



**విజేత ఖమ్మం ప్రతినిధి :** ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే అతి పవిత్రమైన పండుగ రంజాన్, అట్టి పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని నెల రోజులపాటు కఠిన ఉపవాస దీక్ష అవలంబించి రేపు రంజాన్ పండుగను జరుపుకోబోయే 46 వ డివిజన్ లోని ముస్లిం కుటుంబాలకు డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాణాల లక్ష్మణ్ రంజాన్ తోఫా ను అందచేశారు. డివిజన్ లోని పార్టీ పెద్దలందరీ సమక్షంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ బాణాల లక్ష్మణ్ ప్రతి సంవత్సరం రంజాన్ పండుగకు ముస్లిం కుటుంబాలకు తోఫా అందజేయడం ఆనవాయితీగా పెట్టుకున్నాడని అన్ని కులాలను, మతాలను గౌరవిస్తూ వారి వారి సంప్రదాయాలకు అనుగుణంగా వారికి అవసరమైన సరుకులు అందజేయడం అలవాటుగా పెట్టుకున్నాడని డివిజన్లో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ చేదోడు వాదోడు గా ఉంటున్న బాణాల లక్ష్మణ్ ను ప్రతి ఒక్కరూ అభినందించాలని ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నా అంటూ డివిజన్ ప్రజలను ఆదుకుంటున్న అతని కి ఆ భగవంతుడు మేలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య జట్ట కిష్టయ్య కాటన్ కొమరయ్య దేవర వెంకన్న మోటే పాపులు చిత్తూరు వెంకటేశ్వరరావు బీసీ సెల్ డివిజన్ అధ్యక్షుడు తుపాకుల మధు మన్నే హరికృష్ణ మేకల అశోక్ చల్లా సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది శోభకు బోనాల వైభవం

## అన్నారం గ్రామంలో ఆధ్యాత్మిక జాతర వాతావరణం





**విజేత మెదక్ :** పాపన్నపేట మండలం, అన్నారం గ్రామంలో ఉగాది పండగ పురస్కరించుకుని అన్నారం గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. తెలుగు సంవత్సరాది వేడుకలను ప్రత్యేకంగా జరుపుకుంటూ గ్రామ ప్రజలు ఘనంగా బోనాలు నిర్వహించారు. గ్రామంలోని అమ్మవారికి భక్తి శ్రద్ధలతో మహిళలు బోనాలు ఎత్తి, సంప్రదాయ వేషధారణలో ఊరేగింపుగా తీసుకెళ్లడం విశేషంగా నిలిచింది. ఉదయం నుంచే గ్రామంలో పండుగ సందడి నెలకొంది. అమ్మవారి ఆలయం పరిసరాలు మంగళవాయిద్యాలతో మారుమోగాయి. భక్తులు తమ కోరికలు నెరవేరాలని ప్రార్థిస్తూ అమ్మవారికి బోనాలు సమర్పించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఈ వేడుకల్లో పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు. మహిళలు రంగురంగుల బట్టలతో, తలపై అలంకరించిన బోనాలతో ఊరంతా తిరుగుతూ పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామ యువకులు, పెద్దలు ఏర్పాట్లలో చురుకుగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణం అలుముకుని, ప్రతి వీధి కళకళలాడింది. ఎటుచూసినా భక్తి, ఆనందం, ఉత్సాహం కనిపించాయి. ఉగాది సందర్భంగా నిర్వహించిన ఈ బోనాల పండుగ అన్నారం గ్రామ చరిత్రలో మరో ప్రత్యేక ఘట్టంగా నిలిచింది.

# ముస్లిం సోదరులకు తోఫాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్



**విజేత ,గణపురం :** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు తోఫాలను పంపిణీ చేసిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు తోఫాలను పంపిణీ చేయడం ఎంతో ఆనందకరమని తెలిపారు.ముస్లింల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని,వారి అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట గ్రామపంచాయతీ సర్పంచ్ కావటి రజిత రవీందర్, ఏపీఎం ఇమామ్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, ముస్లిం సోదరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు ఐక్యతకు ప్రతీకలు

నియోజకవర్గ ప్రజలందరికీ ఈద్ ముబారక్

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

వెలిమలలో ఘనంగా ఇఫ్తార్ విందు







**రామచంద్రాపురం విజేత :** ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు ఐక్యతకు ప్రతీకలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెలిమల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఉపవాస దీక్షను విరజించారు. ముస్లిం సోదరులకు కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అల్లా కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లా ప్రజలకు రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దాన ధర్మాల ద్వారా ఈ పవిత్ర మాసం సహనాన్ని, సేవాభావాన్ని, సౌభ్రాతృత్వాన్నిపెంపొందిస్తుందని పేర్కొన్నారు.రంజాన్ పండుగ శాంతి, సౌహార్ద్రం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరూఆనందంగా,సామరస్యంతో ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవం మరింత బలపడాలని, అందరికీ ఆరోగ్యం, సంతోషం కలగాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# మాసాయిపేటలో వంటేరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**విజేత , మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో గల కెనరా బ్యాంకు వద్ద ఎన్ హెచ్ 44 సర్వీస్ రోడ్లో వంటేరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. వంటేరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రమైన చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి చాలామంది కీ ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తి తీర్చడానికి మాసాయిపేటలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. వేసవిలో ప్రజలకు తాగునీరు అందించడం ఒక గొప్ప సేవా అని పేర్కొన్నారు. చలివేంద్రంలో ప్రతిరోజు శుభ్రమైన తాగునీరు అందించడం జరుగుతుంది. ప్రజలు ఎండాకాలంలో నీటిని ఎక్కువగా తీసుకోవాలి మరియు ఎండల సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను సన్మానించిన బూర్గుల రాజు

## బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ వార్డు సభ్యులు



**విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు బూరుగుల రాజు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి మాదిగ జాతి కోసం మీ పోరాటం దేశ చరిత్రలో నిలుస్తుందని బూరుగుల రాజు పేర్కొన్నారు

# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ నాయకులు



**విజేత, గణపురం :** గణపురం నూతన ఎస్ఐ బి.అశోక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించిన మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ చోటే మియా, వార్డు సభ్యులు గంధం ఓధాకర్ ,కోడెపాక అనిల్ మండల మైనార్టీ నాయకులు ఎస్కే జానీ. చాందు. దస్తగిరి పాషా తదితరులు పాల్గొన్నారు.

# నూతన దేవదాయ శాఖ కమిటీని సన్మానించిన

## నాగారం గ్రామ సర్పంచ్ బండారి లింగం ముదిరాజ్



**విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో నూతన సంవత్సర ఉగాది పండుగ రోజున నూతన ఆలయ కమిటీ వేయడం జరిగింది గత రెండు సంవత్సరాలుగా దేవాలయానికి సేవలందిస్తున్న అమీర్పేట యాదగిరి ముదిరాజ్, మరొక్కసారి ఆ యొక్క భగవంతుని ఆశీస్సులతో భగవంతునికి సేవ చేసుకునే అవకాశం వచ్చిందని దీనికి సహకరించిన గ్రామ ప్రజలకు మరియు పెద్దలకు మాజీ సర్పంచులకు ఎంపిటిసిలకు ప్రస్తుతం గ్రామ సర్పంచ్ బండారి లింగం కి మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కమిటీ లో భాగంగా దేవాదాయ శాఖ అధ్యక్షులు అమీర్పేట యాదగిరి, ఉపాధ్యక్షులు యాదగిరి, నరసింహ, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రాజేష్, కోశాధికారి బొమ్మ దేవేందర్, కార్యవర్గ సభ్యులు జెల్లా బాలరాజ్, కొమ్మెర రఘుపతి రెడ్డి, బూర్గుల నవీన్ కుమార్, పోగుల మల్లేష్, గాజులపల్లి నరసింహ, తోట్ల నరసింహ, రాసుల రాఘవేందర్, యాదగిరి రాజు, ఆయిల మహిపాల్ గౌడ్, గణపురం రాజు, మల్లెల శరత్ రెడ్డి, కుండే ఈశ్వరయ్య, లను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగిందని అమీర్పేట యాదగిరి తెలియజేశారు,

# కందుకూరి బ్రహ్మాచారికి ఉగాది పురస్కారం



**విజేత, గణపురం :** గణపురం మండలంలోని రంగారావు పల్లె గ్రామానికి చెందిన గాయకుడు రచయిత కందుకూరి బ్రహ్మాచారికి శ్రీ వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ గీతా గాయక్ పురస్కారాన్ని అందుకున్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త గౌడ్ ల చేతులమీదుగా ఈ పురస్కారాన్ని బ్రహ్మాచారి అందుకున్నారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల బ్రహ్మాచారి హర్షం వ్యక్తం చేశారు.

# కోటగుళ్లను సందర్శించిన బ్రెజిల్ దేశస్థుడు



**విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను బ్రెజిల్ దేశానికి చెందిన ఇంగో శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను అర్చకులు జూలపల్లి నాగరాజు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు శిల్ప సంపద అద్భుతంగా ఉందని ఇంగో అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# గొల్లూరులో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమం

## గ్రామ సర్పంచ్ దారా నరసింహ



**విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గొల్లూర్ గ్రామంలో.. గ్రామ సర్పంచ్ దారా నరసింహ, మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ( సర్పంచ్) ధర నరసింహ, ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ద్వారా నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడం ప్రభుత్వ లక్ష్యమ ని చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి తోపాటు గ్రామ పెద్దలు యువకులు పాల్గొనట్టుగా గ్రామ సర్పంచ్ తెలియజేశారు,

# పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం పరిధిలోని నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు ఘనంగా నిర్వహించారు.వన్నాడ కనకమహాలక్ష్మి, లేటు కృష్ణయ్య కుటుంబాలకు చెందిన ఇళ్లను మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, ఆదేశాల మేరకు ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామ శాఖ అధ్యక్షుడు మన్సాన్‌పల్లి వెంకటేష్ గౌడ్,గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు ఆవుల రఘుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు.లబ్ధిదారులు ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయబద్ధంగా గృహప్రవేశం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, గూడు లేని పేదలకు సొంతింటి కలను నెరవేర్చుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.పేదల జీవితాల్లో ఆనందాన్ని నింపే విధంగా ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,వన్నాడ దర్శన్ గౌడ్,కమ్మరి యాదయ్య,గ్రామపంచాయతీ 8వ వార్డు సభ్యులు వన్నాడ శ్రీశైలం గౌడ్,మన్సాన్‌పల్లి రాజు గౌడ్,కడల వెంకటేష్,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర చంద్రమోహన్,కంది వినయ్ కుమార్, తదితరులు,పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మహేశ్వరం సీఐ ని సన్మానించిన బండారి.లింగం షాహబుద్దీన్ ఖాన్



**విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేశ్వరం సిఐ ఎస్ రాఘవేందర్ రెడ్డి, ని పెద్దపులి నాగారం గ్రామ సర్పంచ్ బండారి లింగం, 5వ వార్డు సభ్యులు షాహబుద్దీన్ ఖాన్ లు నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేశ్వరం సిఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు,

# డీసెల్టింగ్ పేరుతో చేస్తున్న అక్రమ ఇసుక తవ్వకాలను ఆపండి

అనుమతులు ఒకచోట, త్రవ్వకాలు మరోచోట.

గోదావరి నది లో అక్రమంగా అడ్డుకట్టలు వేసి రోడ్డు వేసిన ఇసుక మాఫియా.

చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.

సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ. వెంకటేశ్వర్లు




**విజేత,, పినపాక :** సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం డీ సెల్టింగ్ పేరుతో అక్రమంగా గోదావరి నదిలో జరుగుతున్న ఇసుక తవ్వకాలు వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మణుగూరులో పర్యటించిన ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అక్రమార్కులు ఎటువంటి అనుమతులు లేకుండా గోదావరి నదిలో అడ్డుకట్టలు వేసి రోడ్డు నిర్మాణం చేసినా మైనింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన విమర్శించారు. అనుమతులు ఒకచోట, తవ్వకాలు మరోచోట చేస్తూ ఇసుక దోచుకుంటున్నారని విమర్శించారు. మణుగూరు మండలం విజయనగరం,తిర్లాపురం, సాంబాయిగూడెం,అన్నారం, రాయిగూడెం గ్రామాల పరిధిలో జరుగుతున్న ఇసుక రీచ్ లను పరిశీలిస్తామని అన్నారు. జిల్లా, రాష్ట్ర అధికారులు వెంటనే స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఏజెన్సీ జిల్లా అభివృద్ధికి ఆటంకంగా మారిన ఇసుక మాఫియాకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ప్రభుత్వానికి నష్టం చేస్తూ , పర్యావరణానికి తీవ్ర నష్టం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2010నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చట్టం సెక్షన్ 14,15 ప్రకారం సహజ వనరు అయిన ఇసుక గత రెండు నెలలుగా అక్రమ మైనింగ్, అక్రమ రవాణా చేపట్టిన వారిపై వారికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని, అక్రమ మైనింగ్ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు. సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు. సిపిఎం మండల కమిటీ సభ్యులు బొల్లం రాజు, మాచర్ల లక్ష్మణరావు, ఎస్ వెంకట్రావు, గుండి భీమయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆటోను ఢీకొన్న కారు ఒకరు మృతి, ఆరుగురికి తీవ్ర గాయాలు



**విజేత మరిపెడ :** మరిపెడ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సీతారాం తండా శివారు, పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి సమీపంలోని నేషనల్ హైవే--365పై కారు ఆటోను ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా, ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం గ్రామానికి చెందిన పిట్టల శ్రీనివాస్ శుభకార్యానికి మహబూబాబాద్‌కు ఆటోలో బయలుదేరారు. ఈ సమయంలో అతివేగంగా వస్తున్న కారు ఎదురుగా వచ్చిన ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సూర్యాపేట జిల్లాకు చెందిన రామస్వామి వెంకన్న అక్కడికక్కడే మృతి చెందారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. కారు (నంబర్: ట్రా 39 ౡ 1095) మహబూబాద్ నుండి మరిపెడ వైపు అతివేగంగా వస్తుండగా, ఆటో (నంబర్: ట్రా 36 ఎ 5234)ను ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కారు డ్రైవర్ యాస రవిచంద్రారెడ్డిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# స్పెషల్ బస్సుల పేరిట టిక్కెట్లకు రెక్కలు- ఇదేం బాధుడు అంటూ ప్రయాణీకుల ఆవేదన



**విజేత, సత్తుపల్లి :** పండగల సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) షాక్ ఇస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. "స్పెషల్ బస్సులు" పేరుతో టికెట్ ధరలను ?100 వరకు పెంచుతూ ప్రయాణికులపై అదనపు భారం మోపుతున్నట్టు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ బస్సుల్లో ఎలాంటి అదనపు సౌకర్యాలు లేకపోవడం ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తోంది. ప్రయాణికుల వాదన ప్రకారం, కొత్తగా బస్సులు పెంచకుండా ఇప్పటికే నడుస్తున్న సాధారణ సర్వీసులను "స్పెషల్"గా చూపిస్తూ అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో పండగల సమయంలో తప్పనిసరిగా ప్రయాణం చేయాల్సిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్--సత్తుపల్లి మార్గంలో పరిస్థితి మరింత దయనీయంగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు. ఆధునిక హైవేలు ఉన్నప్పటికీ ప్రయాణ సమయం 7 నుండి 8 గంటలు పడుతుండటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమయపాలన లోపం, అధిక రద్దీ, తగిన సౌకర్యాల కొరత వల్ల విద్యార్థులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక డ్రైవర్లు, కండక్టర్లు కూడా ఒత్తిడికి గురవుతున్నారని సమాచారం. తక్కువ బస్సులతో ఎక్కువ ట్రిప్పులు నిర్వహించాల్సి రావడంతో విశ్రాంతి లేకుండా పనిచేయాల్సి వస్తోందని వారు చెబుతున్నారు. దీని ప్రభావం సేవల నాణ్యతపై పడుతోందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు. "టికెట్ ధర పెరిగింది కానీ సేవలు మాత్రం మారలేదు. ఇది దోపిడీ కాకపోతే మరేమిటి?" అని ఒక ప్రయాణికుడు ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యార్థులు కూడా అధిక ఛార్జీల వల్ల ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. ఈ పరిస్థితులపై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదనపు బస్సులు నడపడం, అధిక ఛార్జీలను నియంత్రించడం, సమయపాలన మెరుగుపరచడం ద్వారా ప్రయాణికులకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. పండగల సమయంలో ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడం ఆర్టీసీ బాధ్యతగా ఉండగా, అధిక ఛార్జీలతో భారం మోపడం సమంజసం కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ అంశంపై ఆర్టీసీ అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# ఆర్థిక సాయం అందజేత....



**విజేత, తరిగొప్పుల :** మండల కేంద్రంలోని బేడ బుడగ జంగాల కాలానికీ చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెన్నూరి పోషయ్య గుండె పోటుతో ఇటీవల మృతి చెందారు. కాగా బాధిత కుటుంబ సభ్యులను సర్పంచ్ అర్జుల జ్యోతి మదుసూధన్ రెడ్డి శుక్రవారం పరామర్శించి రూ. 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిలువేరు మహేందర్, వార్డు మెంబర్లు చెన్నూరి సబీనా సుధాకర్, దామెర సునీత సృజన్ కుమార్, చెన్నూరి ఉపేంద్రదినకర్, జనగామ జిల్లా జనరల్ సెక్రెటరీ బృంగి శివకుమార్, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్జుల పోశిరెడ్డి, జనరల్ సెక్రెటరీ పింగిల్ ఇంద్రారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు కల్వరాజు, ఎడ్ల నవీన్ కుమార్, సుంకరి యాదగిరి, సీనియర్ నాయకులు దామెర లూకా, చెన్నూరి రామచంద్రు, తూర్పాటి శ్రీను, తూర్పాటి విజయ్, యువజన నాయకులు చెన్నూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో సత్తా చాటిన రాధిక స్కూల్ విద్యార్థి

## పాఠశాల యాజమాన్యం నుంచి ఘన సత్కారం




**విజేత,,పినపాక :** 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన నవోదయ ప్రవేశ పరీక్షల్లో రాధిక కాన్సెప్ట్ స్కూల్‌కు చెందిన గనగాని జస్వంత్ గౌడ్ 90 మార్కులు సాధించి నవోదయ పాఠశాలలో సీటును సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నప్పటి నుంచే కష్టపడి చదవాలని సూచించారు. పాఠశాలలో సిబిఎస్ఈ తరహాలో బోధన అందించడం వల్లే విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పోటీ తత్వం పెంపొందించుకోవడం ద్వారా కాంపిటీటివ్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ విజయం సాధించడంలో తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ అండ్ డైరెక్టర్ సిహెచ్ జయసింహారెడ్డి, డైరెక్టర్ సంపత్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాజీమన్ వర్మ, ఇంచార్జ్ టీచర్ హిమబిందు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

# తప్పుడు ఆఫిడవిట్ తో గెలిచిన టేకుల సుదర్శన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

ఆస్తులు, భూముల వివరాలు తప్పుగా చూపించారు.

ఇద్దరు పిల్లలు ఉన్న ఆఫిడవిట్ లో చూపించని వైనం.

కేవలం రెండు ఓట్లతో ఓడిపోయిన నాకు న్యాయం చేయాలి.

కాంగ్రెస్ నాయకులు 7వ వార్డు కాంటెస్టెంట్ అభ్యర్థి టేకుల కమలాకర్ రెడ్డి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఎలక్షన్ కమిషన్ కు తప్పుడు అఫిడవిట్ సమర్పించి ఎన్నికల కమిషన్ ని మోసం చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేవలం 2 ఓట్ల తేడాతో ఓడిపోయినటువంటి నాకు న్యాయం చేయాలని 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీచేసిన టేకుల కమలాకర్ రెడ్డి అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం ప్రజాభవన్ (కాంగ్రెస్ పార్టీ క్యాంప్) కార్యాలయంలో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.... ఈ విషయంపై నేను పూర్తి ఎవిడెన్స్ సేకరించి కోర్టుకు సమర్పించిన తర్వాత కోర్టు నెంబర్ ఇచ్చిందని ముఖ్యంగా టేకుల సుదర్శన్ రెడ్డి ఆయనకున్న ఆస్తులలో కేవలం 13 ఎకరాల 35 గుంటలు మాత్రమే చూపించడం చూపించారు, ఆయన సతీమణి మంజుల పేరుపైన కేవలం 3 ఎకరాల 33 గుంటలు మాత్రమే చూపించారు. ఇంకా తనకి ఇద్దరు పిల్లలు ఉన్నా గాని ఎన్నికల అఫిడవిట్ లో చూపించలేదు కుమారుడి పేరు మీద, కూతురు పేరు మీద ఉన్న భూమి వివరాలు, పిల్లల పేర్లు మీద ఉన్న కార్ల వివరాలు చూపించలేదన్నారు. ఆయనకు దాదాపు 5 ప్లాట్లు సుమారు ఒక ప్లాటు ఖరీదు 1 కోటి 50 లక్షలు విలువ చేసేవి ఉంటే కేవలం ఒకటే ప్లాటు ఉన్నట్లు తెలిపారు. సీతారాంపేట్ గ్రామంలో ఎన్నికల సమయంలో టేకుల సుదర్శన్ రెడ్డి నాకు 50 నుండి 100 ఎకరాలు భూమి ఉంది అని ఆ పోరడు నాకు పోటీయే కాదు అని ఇంటింటికి ప్రచారం చేసినప్పుడు ఎన్నికల అఫిడవిట్ లో ఆస్తుల వివరాలు ఎందుకు సమర్పించలేదని ప్రశ్నించారు. ఈ విధంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, దొంగ ఓట్లు వేసుకొని ఎన్నికలలో గెలిచాడని ఈ విషయంపై నేను కలెక్టర్, ఆర్డిఓ, ఎలక్షన్ కమిషన్ కు సమర్పించడం జరిగిందన్నారు. ఇంకా భూదాన్ భూమి సర్వేనెంబర్ 289/14 లో భూదాన్ భూమిని పట్టగా మార్చుకున్నారు. ఈ విషయంపై కూడా అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# తాండూర్ ఆర్డీఓ గా బాధ్యతలు చేపట్టిన చేపట్టిన కర్ర అనిత

ఆత్మీయ స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**విజేత తాండూరు :** తాండూరు నూతన ఆర్ డి ఓ గా బాధ్యతలు చేపట్టిన కర్ర అనిత కు శుక్రవారం కాంగ్రెస్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి (బిఎస్ఆర్) మర్యాద పురకంగా కలసి ఆత్మీయ స్వాగతంతో పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపిన ఈ సందర్భంగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ కే,అనిత తో మాట్లాడుతూ.. తాండూరు డివిజన్ మౌలిక వసతులు పర్యవేక్షణ ప్రజా సమస్యల పరిష్కారం, మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుపై ప్రత్యేక దృష్టి,అభివృద్ధి సేవలను అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆర్డీఓ కే,అనిత ఈ ఆత్మీయ స్వాగతానికి బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధి

డ్వాక్రా భవనం, సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సర్పంచ్ మూడవత్ జైవీర్ లాల్

ఉప, సర్పంచ్ సతీష్ కుమార్





**విజేత తాండూరు :** తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,సాయ సహకారాలతో సహకారంతో జలాల్ పూర్ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్, జై వీర్ లాల్, ఉప, సర్పంచ్ సతీష్ కుమార్ (మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్)అన్నారు. బషీరాబాద్ మండలం జాలాల్ పూర్ గ్రామంలో డ్వాక్రా భవనం సిసి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. మా గ్రామానికి 10 లక్షల ద్వాక భవనం, సుమారు 6 లక్షల సిసి రోడ్డు పనులు మొదలు చేయడం జరిగింది. ఇట్టి నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం ఉంటే ఎమ్మెల్యే ద్వారా ఇక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శంగా ఉంచుతామని పేర్కొన్నారు. గ్రామానికి అవసరమైన సిసి రోడ్, సైడ్ డ్రైన్స్, మంచినీటి సమస్య, విద్యుత్తు ఎటువంటి సమస్య రాకుండా చూసుకుంటామని అన్నారు.

# శ్రేయాస్ ఉగాది పురస్కారాలతో సత్తుపల్లి ప్రతిష్ట మరింత పెరిగింది







**విజేత, సత్తుపల్లి :** పరాభవ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రేయాస్ మీడియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం ఖమ్మం పట్టణ కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణానికి చెందిన ముగ్గురు ప్రముఖులు మూడు విభాగాల్లో పురస్కారాలు అందుకుని ప్రాంతానికి గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ వేడుకకు శ్రేయాస్ సంస్థ అధినేత గంద్ర శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ రంగానికి చెందిన ప్రముఖ హీరోయిన్ మీనాక్షి చౌదరి, గాయని సునీత, గాయకుడు ధనుంజయ్, బుల్లితెర నటీనటులు నిరుపమ్, మంజుల తదితరులు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన జి.వి. లింగారెడ్డి పేద విద్యార్థులకు విద్యాదాతగా, ఉత్తమ విద్యాసంస్థ అధినేతగా గుర్తింపు పొంది ఉగాది పురస్కారం అందుకున్నారు. అలాగే ఎన్. రాజేశ్వరరావు రాష్ట్ర స్థాయి ఉత్తమ విద్యాధికారిగా అవార్డు స్వీకరించారు. సాహిత్య విభాగంలో జాతీయ అవార్డు గ్రహీత బి. మధుసూదన రాజు కూడా ఉగాది పురస్కారం అందుకుని సత్తుపల్లి ప్రతిష్టను దేశవ్యాప్తంగా చాటారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతలను అభినందిస్తూ శ్రేయాస్ సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి వారు చేసిన సేవలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సత్తుపల్లి ప్రాంతానికి చెందిన వ్యక్తులు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచి గుర్తింపు పొందడం గర్వకారణమని తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పాల్గొన్న అతిథులు, స్థానికులు పురస్కార గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అవార్డులు యువతకు స్ఫూర్తిగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

# మాసాయిపేట మండల కేంద్రంలో గ్రామసభ





**విజేత ,మాసాయిపేట్ :** మాసాయిపేట మండల కేంద్రంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు ఈ గ్రామ సభలో సమస్యలపై ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులు కావలసిన పనుల గురించి చర్చించారు ముఖ్యంగా డ్రైనేజీ కరెంటు తో రైతులు పడుతున్న కష్టాలు ఏఈ దృష్టికి తీసుకెళ్లారు వీధి దీపాలు స్కూల్లో జరుగుతున్న సంగీత కార్యక్రమాలు కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు దరఖాస్తు నూతన గృహ నిర్మాణ సెట్ బ్యాక్ రోడ్ల వెడల్పు నూతనంగా ఏర్పడుతున్న 33 కెవి లైన్ గురించి తడి పొడి చెత్త గురించి సఫాయి కార్మికుల కొరత ఆశా వర్కర్ల షార్ట్ ఏజ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ అంగన్వాడీల గురించి మిషన్ భగీరథ వాటర్ గురించి ఇలా చాలా సమస్యలను చర్చించారు అధికారులు సమస్యను రికార్డు చేసుకొని పరిష్కారం దిశగా ప్రయత్నిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి , తహసిల్దార్ జ్ఞాన జ్యోతి, ఎం ఈ ఓ మధుసూదన్ రావు, ఏఎన్ఎం ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు వార్డ్ మెంబర్లు , కాంగ్రెస్ నాయకులు సిద్ధిరాములు గౌడ్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పి ఏ సీ ఎస్ డైరెక్టర్ ఉదండపురం నర్సింలు , పంచాయతీ సెక్రటరీ రాణి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇస్మాయిల్పూర్ గ్రామసభలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ రూప్లానామ్య నాయక్



**విజేత, తాండూరు :** బషీరాబాద్ మండలంఇస్మాల్పూర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం సర్పంచ్ రూప్లా నామ్య నాయక్ ఆధ్వర్యంలో "వికసిత భారత్ -- రోజ్గార్ మరియు ఆజీవికా హామీ మిషన్ (గ్రామీణ)" విబి -జి రామ్ -జికు సంబంధించిన ఆడిట్ కార్యక్రమంనిర్వహించబడింది. ఈ ఆడిట్‌లో పథకం అమలు, పనుల పురోగతి, ఖర్చుల వివరాలు మరియు లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలపై సమగ్రంగా సమీక్ష చేయబడింది. సంబంధిత అధికారులు, సిబ్బంది మరియు గ్రామ ప్రజల సమక్షంలో ఈ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సర్పంచ్ రూప్లనామ్య నాయక్ ఉపాధి పథకం సక్రమ అమలు కోసం అవసరమైన సూచనలు అందించారు. ప్రతి ఒక్కరు జాబ్ కార్డు తీసుకొని ఉపాధి పనులు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంజీవ్ కుమార్, ఉపాధి హామీ సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపసర్పంచ్ బలరాం నాయక్, వార్డ్ మెంబర్స్, ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో ఈద్గా ముస్తాబు

ఏర్పాట్లను పరిశీలించిన మాజీ చైర్మన్ రఫాని





**విజేత చిలకలూరిపేట :** శనివారం రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్ వద్ద ఉన్న ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నమాజ్ చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఈద్గా పరిసరాలను శుభ్రం చేయించి, మురుగు నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ ఏర్పాట్లను మున్సిపల్ మాజీ చైర్మన్ రఫాని, టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి 'బేరింగ్' మౌలాలి, అంజుమన్ కమిటీ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు స్వయంగా పరిశీలించారు. నమాజ్‌కు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని వారు సూచించారు.

**ముందస్తు శుభాకాంక్షలు:**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రమశిక్షణకు, దాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను ముస్లిం సోదరులంతా సుఖశాంతులతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరికీ వారు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రాచలం పాదయాత్రకు అలమండ ఘన స్వాగతం



**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** సీతారాముల కల్యాణానికి భద్రాచలానికి పాదయాత్ర చేసే భక్తులకు ఆలమండ చారిటబుల్ తరపున బుధవారం ఏలేశ్వరం బాలాజీ సెంటర్లో ఘన స్వాగతం పలికారు. అలమండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చలమయ్య రామభక్తులకు ఘన స్వాగతం పలికి సీతల పానీయాలు అల్పాహారం అందజేశారు. అలాగే భద్రాచలం వరకు సాగే వారి పాదయాత్రకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్విఘ్నంగా జరిగేలా బాలాజీ చౌక్ గుడిలో గల విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొండరపు రాంబాబు రౌతు సుబ్బారావు,బోధ చిరంజీవి,బూర్లు సత్తిబాబు,రౌతు శ్రీను,బుడి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాస్మో లో ముగిసినా టెన్నిస్ పోటీలు



**విజేత భీమవరం:** గత రెండు రోజులుగా భీమవరం లోని ప్రముఖ కాస్మోపొలిటిన్ క్లబ్ నందు పురుషుల సింగిల్స్, డబుల్ టెన్నిస్ టోర్నమెంట్ నందు అత్యంత ఆసక్తిగా క్రీడాకారులు పాల్గొని తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు పలు రాష్ట్రాల నుండి చేరుకున్న క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. మూడవరోజు క్లబ్ వారు గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి అందించడం జరుగుతుందని క్లబ్ అధ్యక్షులు సి. హెచ్ రామభద్రారాజు తెలిపారు. సందర్భంగా కార్యదర్శి భూపతి రాజు సుబ్బరాజు సెక్రటరీ రుద్రరాజు మాట్లాడుతూ చివరి రోజుకు చేరిన పోటీల్లో 35 ప్లస్ డబుల్ విభాగం లో పీ.సీ విఘ్నేష్ ౘ పవన్ 45 ప్లస్ డబుల్ విభాగంలో రాజేంద్ర ప్రసాద్ ౘ కె సంపత్‌కుమార్55 ప్లస్ విభాగంలో కెవిఎన్.మూర్తి ౘ డి.హేమంత్ కుమార్ 65 ప్లస్ విభాగంలో వి శ్రీనివాసరెడ్డి ౘ ఎస్.మన్మధ రావు70ప్లస్ విభాగంలో ఎ.రాంబాబు ౘ సేతు విజేతలుగా గెలుపొందరు వారు తెలిపారు. ఈ టోర్నమెంట్ విజయవంతంగా జరగ దానికి మా క్లబ్ సభ్యుల సహకారం కూడా మరువలేనిదని క్లబ్ సభ్యులను వారు అభినందించారు.

# రైతులను నిండా ముంచిన వెంకటరమణ నకిలీ విత్తనాల షాపు

దుకాణం ముందు ధర్నాకు దిగిన బాధిత రైతులు.




**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి మండలంలో వెంకటరమణ నకిలీ విత్తనాల షాపు రైతులను మోసం చేసి అధిక దిగుబడి వచ్చే విత్తనాలు అని సిద్దారం, గౌరిగూడెం సదశివునిపాలెం, రేజర్ల , రైతులను విత్తనాల ఏజెన్స్ మాయ మాటలతో బూరుడి కొట్టించి సుమారుగా 500 ఎకరాల కు విత్తనాలు రైతులకు అమ్మినాడు ఎకరానికి 35000 ఖర్చు చేసి పంట పండిస్తే తీరా పంట పొట్ట దశ కు వచ్చేసరికి తాలు కంకి తో రైతులు లబో దిబో మంటూ నకిలీ విత్తనాల షాప్ వచ్చి నకిలీ విత్తనాల షాప్ యజమానిని నిలదీయగా నీ ఇష్టం వచ్చింది చేసుకో అంటూ నకిలీ విత్తనాల షాపు మూసేసి పరారీ అయినాడు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నకిలీ విత్తనాలు అరికట్టే అధికారులు వున్న వారి కళ్ల కప్పి రైతులను మోసం చేసిన వెంకటరమణ నకిలీ విత్తనాల యాజమాన్యం. రైతులు తమకు న్యాయం చేయాలంటూ తాలు కంకులతో ధర్నా చేశారు. అనంతరం రైతులు పోలీసులను ఆశ్రయించారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి ప్రసాదు ముత్తారెడ్డి అక్కినేని వెంకటేశ్వరరావు గుత్తా వసంతరావు దేవగిరి కేశవరెడ్డి సిద్ధిబోయిన సత్యనారాయణ మరిడి నాగేశ్వరావు ములకలపాటి సత్యనారాయణ కంచర్ల రమేష్ వెంపటి వెంకటేశ్వరరావు దేవయ్య చెన్నారెడ్డి, రాయి రామారావు తదితరులు రైతులు ఆరుగాలం పండించిన పంట ఏజెన్సీ చేతుల్లో మోసపోయామని ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# 19వ వార్డులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ



**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి,శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని 19వ వార్డు, బెల్లంపల్లి బస్తీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద ముస్లిం సోదరి సోదరులకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ సీనియర్ నాయకురాలు కాంపెల్లి దయామని శ్రీనివాస్, మైనార్టీ నాయకుడు ఖదీర్, అబ్దుల్ జాబి, ఇమ్ము, యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్‌తో పాటు నాయకులు రామిల్ల ప్రదీప్, కాంపెల్లి సతీష్, అక్కపాక రంజిత్, అక్కపాక నరేష్, కుమ్మరి శ్రీనివాస్, కాంపెల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. పేద ముస్లిం కుటుంబాలకు సహాయం చేయడం, మైనార్టీ సంక్షేమానికి మద్దతు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన శ్రీ శివ గంగ రాజరాజేశ్వరి ఆలయ కమిటీ డైరెక్టర్ డైరెక్టర్ కనగట్ల శ్రీశైలం ముదిరాజ్



**విజేత మహేశ్వరం :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు వ ఎనుముల రేవంత్ రెడ్డి, ని మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది పండుగ పర్వదిన శుభ సందర్భంగా మహేశ్వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివగంగ రాజరాజేశ్వరి రాజేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ కనగట్ల శ్రీశైలం ముదిరాజ్,ముఖ్యమంత్రి ని కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు,

# నిజామాబాద్ కోటగల్లిలో కోటి తలంబ్రాలు దీక్ష

కోటగల్లి నుండి భద్రాచలానికి ప్రతి సంవత్సరం తలంబ్రాలు

రామకోటి రామరాజు ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల కార్యక్రమం



**విజేత గజ్వేల్ :** గజ్వేల్ లోని రామకోటి రామరాజు భద్రాచల కళ్యాణానికి అందించే గోటి తలంబ్రాల కార్యక్రమం కోటి తలంబ్రాల దీక్ష నిజామాబాద్ కోటగల్లి లోని జైర్కోట్ హనుమాన్ మందిరంలో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక,అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాకు పూజలు జరిపి 3గంటల పాటు రామనామ స్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చారు. భక్తులు అక్కడే రామకోటి రామరాజుకు అందజేసి కోలాటాల నృత్యాన్ని ప్రదర్శించారు. 4సారి కళ్యానానికి 3క్వింటాల గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్రం నుండి అందిస్తున్నామని రామకోటి రామరాజు తెలిపారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా, మేము ఓలిచే తలంబ్రాలు భద్రాచల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం భక్తులు ఆనందాన్ని వెళ్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వేద గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శర్మకు చిరు సత్కారం



**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** ఇటీవల అవినీతి నిరోధక శాఖ (ఏసీబీఐ) తెలుగు రాష్ట్రాల వైస్ ప్రెసిడెంట్ గా మాచారి నాగ మృత్యుంజయ శర్మ నియమించబడ్డారు. ఈ మేరకు ఏలేశ్వరం మండలం వేద గాయత్రి బ్రాహ్మణ సంఘం సభ్యులు శర్మను దుస్సాలువతో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవసరాల కిషోర్,కవికొండల రవి,చెన్నాప్రగడ గోపి,నాగ సిద్ధాంతి,ఇంజరపు సత్య రామ గోపాల్,చల్లా కృష్ణమూర్తి,ఉడతల రమణారావు,నూకల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వానికి ప్రతీక రంజాన్

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న వడ్డి రఘురామ్ నాయుడు



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** రంజాన్ మాసం క్రమశిక్షణ, త్యాగం, దాతృత్వానికి ప్రతీక అని నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన 1వ వార్డు మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. సమాజంలో ఐక్యతను మరింత బలపరిచే పండుగగా భావించాలన్నారు. రంజాన్ వేడుకలు ప్రజల ఐక్యతను చాటిచెబుతాయని, ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి నిదర్శనమన్నా రు. రంజాన్?సందర్భంగా చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమని, వారందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. మసీదు అభివృద్ధికి తనవంతు సహకారం అందచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో షేక్ సిరాజ్ , పఠాన్ మౌలాలి, కరీం, షేక్ రఫీ, ఎంపీటీసీ మార్లపూడి సుబ్బారావు, వైసీపీ నాయకులు కలిశెట్టి తాతారావు, పట్నాల గణపతి, కిరణ్ రెడ్డి, వింజమూరి శ్రీను, బూడి ప్రసాద్ మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టేకుమట్ల ఎస్ఐ అమూల్య చేతుల మీదుగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కు అందజేత



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలోనిటేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన ఉల్లి శ్రీను అనారోగ్యంతో మరణించగా అందుకు నామిని భార్య ఉల్లి సుజాతకి టేకుమట్ల ఎస్సైఅమూల్య చేతుల మీదుగా చెక్కు అందజేశారు. ఉల్లి శ్రీనివాస్ ప్రీమియం 25073/- ప్రీమియం కట్టి రెండు నెలలకి మరణించడం జరిగింది. వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 3,91,660/- బీమా మొత్తాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీజీఎం సతీష్, ఆర్ ఎం వెంకట్రాజ్యం బ్రాంచ్ మేనేజర్ బుర్ర అఖిల్ ఎగ్జిక్యూటివ్ పుదారి శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,గ్రామ సర్పంచ్ బొడ్డు తిరుపతి, ఉప సర్పంచ్ ఆఫజల్, వార్డ్ మెంబర్స్,డివో సుమతి, బేతు రాజు, బుర్ర చిరంజీవి, అల్లంరాజు, రజిత బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్స్, సేల్స్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో నియోజకవర్గం

### ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి న రెండేళ్లలో నియోజకవర్గంలో రూ.100 కోట్ల కు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్టు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక జనసేన కార్యాలయంలో, శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడా రు. తాము అధికారం చేపట్టే నాటికి తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయని, తాము వాటిని పునర్నిర్మించా మని చెప్పారు. మండలంలోని మాధవరం, అప్పారావు పేట పెంటపాడు మండలం పడమర విప్పర్రు తాడేపల్లిగూడెం పట్టణాలలో ప్రధాన రహదారులు నిర్మించామని తెలిపారు. నియోజకవర్గం లో అన్ని రహదారులు రాబోయే రెండేళ్లలో పూర్తిచేస్తామన్నారు. గత వైసిపి నిర్వాకం వల్ల ఊళ్లోకి బస్సులు రాలేని దుస్థితి ఏర్పడిందని విమర్శిం చారు. ప్రస్తుతం రహదారులను మంచి నాణ్యతతో నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. బస్సులు పట్టణం లోకి వచ్చే విధంగా కృషి చేశామన్నారు. వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా, గతంలో ఎన్నాడూ లేని విధంగా రెండేళ్లలో 5.4కోట్ల రూపాయలను అందజేశామని తెలిపారు. మహిళా సాధికారత లక్ష్యసాధన లో భాగంగా స్త్రీశక్తి పథకం ప్రవేశపెట్టి, ఆర్ టి సి బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కలుగచేశామన్నారు. గతంలో జగన్ ప్రభుత్వం దోచుకోవటమే లక్ష్యం గా పనిచేసిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో సమర్థవంతమైన పరిపాలన జరుగుతుందని, పనిచేసే ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు.

## గాగిరెడ్డిపల్లి పెద్దమ్మతల్లి ఆలయానికి భూమి పూజ



**విజేత : చిగురుమామిడి :** చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బరిగెలపల్లి లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి మూడు గ్రామాల సర్పంచ్ లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్బంగా అతిధులు సన్నీల కవిత వెంకటేష్ మాట్లాడుతు ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ప్రత్యేక భూమి పూజ కార్యక్రమానికి కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తుల మధ్య వేద మంత్రోచ్చరణల మధ్య ఈ పవిత్ర కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషం అని అన్నారు. ఆలయానికి గ్రామ పెద్దల సహాయ సహకారాల తో ఆలయాన్ని సంవత్సరకాలం లో పూర్తి చేసుకోవాలని అన్నారు పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఆలయ కమిటీ అధ్యక్షులు బరిగెల వెంకటయ్య, చిన్న కొమురయ్య,సర్పంచ్ లు సన్నిల కవిత వెంకటేష్ గునుకుల మధుసూదన్ రెడ్డి, కటం సంపత్ రెడ్డి, ముదిరాజ్ సంఘం సొసైటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్ కార్యదర్శి కూన ముత్తయ్య వార్డు మెంబర్స్ మంద శ్రీనివాస్ వెంకటేశం గౌడ్ అన్నవేణి శ్రీనివాస్ మౌనిక కమిటీ సభ్యులు రాజు బాబు శ్రీనివాస్ లచ్చయ్య బాలయ్య రాజయ్య అఖిల్ సదానందం వెంకటేష్ గట్టు ప్రశాంత్ తిరుపతిరెడ్డి పరశురామ్ గౌడ్ గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఉగాది ఉత్సవంలో పాల్గొన్న ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి





**విజేత తాండూరు :** తాండూర్ పట్టణంలోని ఉగాది ఉత్సవాలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి,ఈ సంధర్భంగా ,మాట్లాడుతూ శ్రీ పరాభవ నామ సంవత్సరంలో తాండూరు నియోజకవర్గం ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని,చేపట్టిన ప్రతి మంచి పనిలో అందరికీ విజయం చేకూరాలని,ప్రతి పండుగ ఇదే విధంగా అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సిములు ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి ,గోపాలకృష్ణ, మర్యాద రామకృష్ణ, ప్రముఖులు,పెద్దలు,ఆర్యసమాజ్,హిందూ వాహిని,ధార్మిక సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ నీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన వార్డు సభ్యులు..



**విజేత:మొగుళ్ళపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ ముప్పు సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించిన మొట్లపల్లి గ్రామవార్డు సభ్యులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు. వార్డు సభ్యులు నాగపూరి శ్రీనివాస్, డ్యాగరమేష్, గొర్ల భాగ్యలక్ష్మి సదానందం,జన్నే రవీందర్, మరియు కాంగ్రెస్ నాయకులు గూడూరి రఘుపతి రెడ్డి, కాలస ప్రతాప్ రేనుకుంట్ల కుమార్ పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత



**విజేత : చిగురుమామిడి :** ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చిగురుమామిడి ఎస్.ఐ పృథ్వీధర్ గౌడ్ అన్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలోని మోయ తుమ్మెద వాగు నుండి ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతి లేకుండా దొంగతనంగా వాగు నుండి ముల్కనూర్ కు ఇసుక రవాణా చేస్తున్న 3 ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకొని సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు.ఏపీ 15ఏయూ 3359 నెంబర్ గల ట్రాక్టర్ డ్రైవర్ చెరుకు కుమారస్వామి,యజమాని అయిన మూలపాల శ్రీనివాస్,చెరుకు కుమారస్వామి రామంచ ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 19 టి 7076 డ్రైవర్ కందుగుల ప్రశాంత్ దాని యజమాని అయిన తుంగ పరశురాములు, ట్రాక్టర్ నెంబర్ టి ఎస్ 22 టీ 1705 డ్రైవర్ నందకిశోర్,యజమాని అయిన వంటకాల రంజిత్ రెడ్డి అనువారిని పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు

## రామాయంపేటలో బాంబు స్క్వాడు తనిఖీలు....

### ఎస్సై బాలరాజు.



**విజేత. రామాయంపేట :** మెదక్ రామాయంపేట మండల కేంద్రంలోని ఈద్గా వద్ద శుక్రవారం బాంబు స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. శనివారం పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్న నేపథ్యంలో ఎస్సై బాలరాజు ఆధ్వర్యంలో బాంబు స్క్వాడ్ బృందం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా ఈ తనిఖీలు నిర్వహించినట్టు ఎస్సై బాలరాజు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతల నిశిధర్ రెడ్డి





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్,రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, చదువు రామచంద్రారెడ్డి, భూపాలపల్లి మున్సిపల్ 4 వార్డ్ కౌన్సిలర్ కన్నం యుగదీశ్వర్, ఆరో వార్డు కౌన్సిలర్ ఎరుకల రేణుక గణపతి హాజరైనారు. అనంతరం రవి నాయక్, మరియు కీర్తి రెడ్డి మాట్లాడుతూఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం తప్పనిసరిగా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు అపార నమ్మకంతో ఓటు వేసి అధికారంలోకి తీసుకువచ్చారని,ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రస్తుతం జిల్లాలో రైతులు, మహిళలు, యువత, కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, కానీ ప్రభుత్వం వాటి పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సంక్షేమ పథకాలు ఆలస్యంగా అమలు కావడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతు భరోసా పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించడం, మహిళలకు తులం బంగారం ఇవ్వడం, యువతికి స్కూటీలు అందించడం వంటి ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ హామీలు ప్రజల జీవనోపాధి, భవిష్యత్తుతో ముడిపడి ఉన్నవని, వాటిని నిర్లక్ష్యం చేయడం అన్యాయమని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలోఇచ్చిన హామీలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం చేసినవి కాకుండా ప్రజల భవిష్యత్తుతో ముడిపడి ఉన్నవని అన్నారు. వాటిని అమలు చేయకపోతే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొని, ప్రభుత్వంపై నమ్మకం పూర్తిగా కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.వెంటనే ప్రభుత్వం స్పందించి, పారదర్శకంగా సమయపాలనతో హామీల అమలుకు చర్యలు చేపట్టాలని కోరారు.జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని తీవ్రంగా విమర్శించారు.ఎన్నికల సమయంలో చెప్పిన మాటలు ఇప్పటికీ అమలు కాకపోవడం దురదృష్టకరమని, ఇది ప్రజలను మోసం చేసినట్టేనని పేర్కొన్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రజల నుంచి భారీ స్థాయిలో ఆందోళనలు,నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.బీజేపీ పార్టీ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ, ప్రజల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసే వరకు ఈ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతూ, ప్రతి సమస్యకు పరిష్కారం దొరికే వరకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో-కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శులు తాటికొండ రవి కిరణ్ దొంగల రాజేందర్, పెండ్యాల రాజు,జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, సామల మధుసూదన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి శివరాత్రి వేణు, కార్యాలయ కార్యదర్శి తిరుపతి, మీడియా ఇంచార్జ్ మునిందర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య, వివిధ మండలాల అధ్యక్షులు సంపత్, రాజు, నవీన్ రావు, నాగరాజు, శ్రీనివాస్, రామకృష్ణ, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి కరివేద మనోహర్ రెడ్డి మైలారం సర్పంచ్ తిరుపతి రాష్ట్ర నాయకులు బట్టు రవి జిల్లా నాయకులు గోపాల్, బుచ్చిరెడ్డి, సురేందర్ ,రాజు నాయక్ రవీందర్,శ్రీనివాస్ శివకృష్ణ కొమరన్న కుమార్,ఎర్ర రాకేష్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 224 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం పట్టివేత



**విజేత,పావన్నపేట :** అక్రమంగా తరలిస్తున్న 224 క్వింటాళ్ళ పీడిఎస్ బియ్యాన్ని శుక్రవారం పావన్నపేట పోలీసులు పట్టుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నార్సింగి శివారులోని దారి దేవుని గుడి వద్ద పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తుండగా, ఈ బండారం బయట వడింది. హైద్రాబాద్ నుండి బొడ్మట్ పల్లి వైపు వెళ్తున్న డీసీఎం ను పోలీసులు డిడి తనిఖీల్లో భాగంగా ఆపారు. అయితే డ్రైవర్ అనుమానస్పద వైఖరితో పోలీసులు వాహనాన్ని చెక్ చేయగా, అందులో అక్రమంగా తరలిస్తున్న సుమారు 224.75 క్వింటాళ్ళ పీడిఎస్ బియ్యం దొరికాయి. ఈ మేరకు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వగా, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ నర్సింలు పంచనామా నిర్వహించి, బియ్యం తూకం చేసి, స్థానిక ఎంఎల్ఎస్ పాయింట్లో నిలవ ఉంచినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేయనున్నట్లు ఎస్సై తెలిపారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలి



**విజేత: తుర్కపల్లి :** గ్రామీణ వైద్యుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చిన్న కిష్టయ్య ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో 24 గంటలు సేవలందిస్తూ ప్రజలకు వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులపై ప్రభుత్వం అనవసర దాడులు నిర్వహించడం తగదని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలను ఖండించాలని, అలాగే ఆర్ఎంపీ వైద్యుల సమస్యలను తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తావించాలని ప్రభుత్వ విప్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్, తుర్కపల్లి మండల అధ్యక్షుడు పెండెం రవి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శంకర్, ఈసీ సభ్యుడు రాజకుమార్, గుండాల మండల అధ్యక్షుడు వెంకన్న, ఆలేరు మండల అధ్యక్షుడు శ్రీనివాస్, వలిగొండ మండల అధ్యక్షుడు సుధాకర్, తుర్కపల్లి మండల ఉపాధ్యక్షుడు బాలయ్యతో పాటు గ్రామీణ వైద్యులు పెంటయ్య, బొడ్డు కృష్ణ, శివయ్య, కృష్ణ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు

## ముస్లిం లకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### మెదక్ మాజీ ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి.



**విజేత. రామయంపేట :** పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం లకు,నియోజకవర్గ ప్రజలకు మెదక్ మాజీ ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పవిత్ర మాసం మనుషుల మధ్య సౌహార్దం, సహనం, సేవాభావం, దాతృత్వం వంటి గొప్ప విలువలను పెంపొందించే పవిత్ర కాలమని ఆయన పేర్కొన్నారు. రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఆచరించే ఉపవాస దీక్షలు మనిషిలో ఆత్మ నియంత్రణను పెంపొందించడమే కాకుండా, సమాజంలో సమానత్వ భావనను బలపరుస్తాయని అన్నారు. పేదవారికి సహాయం చేయడం, పరస్పరం ప్రేమాభిమానాలు పెంచుకోవడం ద్వారా సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని ఆయన ఆకాంక్షించారు. ఈ పవిత్ర పండుగ ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, శాంతి నింపాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని మెదక్ మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ అభివృద్ధి పథంలో నడవాలని ఆయన కోరారు.

## కెప్టెన్లు మారుతున్నా మారని రాత

## పంజాబ్, ఢిల్లీ ఎన్నిసార్లు లీడర్‌ను మార్చాయో తెలుసా

### ఐపీఎల్ 19 సీజన్లలో పంజాబ్ కింగ్స్ రికార్డు స్థాయిలో కెప్టెన్ల మార్పు- ఢిల్లీ క్యాపిటల్స్ కూడా దాదాపు అంతే- లీడర్‌షిప్‌లో నిలకడ లేకపోవడమే వైఫల్యానికి కారణమా




ఐపీఎల్ వచ్చిన తరువాత ప్రపంచ క్రికెట్ లో చాలా రాకల మార్పులు వచ్చాయి. అయితే ఈ 19ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో కొన్ని జట్లు కప్పుల మీద కప్పులు గెలుస్తుంటే, మరికొన్ని జట్లు మాత్రం ఇంకా 'ఈసారి కప్పు కొట్టాలి' అనే నినాదంతోనే సరిపెట్టుకుంటున్నాయి. ముఖ్యంగా పంజాబ్ కింగ్స్ (గాదీఖా), ఢిల్లీ క్యాపిటల్స్ (ఐజ) జట్లు ఈ జాబితాలో ముందు వరుసలో ఉంటాయి. ఈ రెండు జట్లలో ఆటగాళ్లు మారుతున్నారు, కోచ్‌లు మారుతున్నారు, అన్నింటికంటే ముఖ్యంగా కెప్టెన్లు రికార్డు స్థాయిలో మారుతున్నారు. కానీ, ఆఖరి మెట్టు మీద మాత్రం ఈ జట్లు బోల్తా పడుతూనే ఉన్నాయి. ఇక కెప్టెన్సీలలో ఎలాంటి మార్పులు చేశారు? ఎన్నిసార్లు మారారు అనే వివరాల్లోకి వెళితే!

సమస్య ఎక్కడ మొదలైంది

ఐపీఎల్ లో సక్సెస్ ఫుల్ టీమ్స్ అయిన సీఎస్‌కే, ముంబయి జట్లను గమనిస్తే వాటిలో కెప్టెన్సీ విషయంలో ఒక స్పష్టమైన నిలకడ కనిపిస్తుంది. కానీ పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు దీనికి పూర్తి విరుద్ధం. గడిచిన 19 సీజన్లలో పంజాబ్ కింగ్స్ ఏకంగా 17 సార్లు కెప్టెన్సీలో మార్పులు చేసింది. ఐపీఎల్ లో అత్యధిక సార్లు కెప్టెన్లను మార్చిన జట్టుగా పంజాబ్ నిలిచింది. మరోవైపు ఢిల్లీ కూడా దాదాపు 13 మంది సారథులను మారుస్తూ ప్రయోగాలు చేసింది.

పంజాబ్ కెప్టెన్ల కథ

పంజాబ్ జట్టులోకి వచ్చిన కెప్టెన్ల జాబితా చూస్తే అంతా హేమాహేమీలే కనిపిస్తారు. యువరాజ్ సింగ్‌తో మొదలైన ఈ ప్రస్థానం కుమార్ సంగక్కర, మహేల జయవర్ధనే, ఆడమ్ గిల్‌క్రిస్ట్, జార్జ్ బెయిలీ, గ్లెన్ మాక్స్‌వెల్, రవిచంద్రన్ అశ్విన్, కేఎల్ రాహుల్, మయాంక్ అగర్వాల్, శిఖర్ ధావన్, శ్రేయస్ అయ్యర్ వరకు చేరుకుంది. వీరితో పాటు మధ్యలో పలువురు కెప్టెన్లు కూడా బాధ్యతలు చేపట్టారు. ఇంతమంది దిగ్గజాలు జట్టును నడిపించినా, లాంగ్ రన్ లో జట్టును నిలకడగా విజయ తీరాలకు చేర్చడంలో మాత్రం యాజమాన్యం విఫలమవుతూనే వచ్చింది.

పంజాబ్ కింగ్స్ చరిత్రలో చెప్పుకోదగ్గ సీజన్లు 3 మాత్రమే ఉన్నాయి. 2008లో జరిగిన తొలి ఐపీఎల్ సీజన్ లో యువరాజ్ సింగ్ సారథ్యంలో ఆ జట్టు సెమీఫైనల్ కు చేరి ఆశలు రేకెత్తించింది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి ప్రదర్శన 2014లో కనిపించింది. జార్జ్ బెయిలీ కెప్టెన్సీలో మాక్స్‌వెల్, మిల్లర్, సెహ్వాగ్ వంటి స్టార్ ఆటగాళ్లతో కూడిన పంజాబ్ జట్టు ఫైనల్ వరకు వెళ్లి రన్నరప్ గా నిలిచింది. ఇక గత ఏడాది సీజన్ లో ఫైనల్ వరకు వెళ్లి ఆర్సీబీ చేతిలో ఓటమి చెందింది. శ్రేయస్ అయ్యర్ రాకతో జట్టులో కొంత కాన్ఫిడెన్స్ పెరిగింది. ఈ 3 సీజన్లు మినహాయిస్తే పంజాబ్ ప్రదర్శన ఎప్పుడూ అభిమానులకు నిరాశనే మిగిల్చింది. ఢిల్లీ కెప్టెన్ల మార్పులు- ప్రయోగాలు ఎక్కువ ఢిల్లీ క్యాపిటల్స్ (గతంలో ఢిల్లీ డేర్‌డెవిల్స్) కూడా కెప్టెన్ల మార్పులలో పంజాబ్ కు తక్కువేమీ కాదు. వీరేంద్ర సెహ్వాగ్ తో మొదలుపెట్టి గౌతమ్ గంభీర్, దినేష్ కార్తీక్, కెవిన్ పీటర్సన్, జేపీ డుమిని, జహీర్ ఖాన్, కరుణ్ నాయర్, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్,డేవిడ్ వార్నర్ వంటి ఎందరో ఆటగాళు ఈ జట్టుకు నాయకత్వం వహించారు. అయితే ఒక కెప్టెన్ కు జట్టును నిర్మించుకోవడానికి తగినంత సమయం ఇవ్వకుండానే మార్పులు చేయడంతో ఢిల్లీ జట్టు ఎప్పుడూ కొత్త ప్రయోగాలకే పరిమితమైంది.

ఢిల్లీకి వచ్చిన మంచి దశలు

కెప్టెన్ల మార్పులు ఎక్కువగా ఉన్నా, ఢిల్లీ జట్టు అప్పుడప్పుడు మెరుపులు మెరిపించింది. 2008, 2009 సీజన్లలో సెహ్వాగ్ సారథ్యంలో వరుసగా సెమీఫైనల్స్ కు చేరిన ఢిల్లీ, 2012లో జయవర్ధనే నేతృత్వంలో ప్లేఆఫ్స్ కు అర్హత సాధించింది. ఇక శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ గా ఉన్నప్పుడు కూడా ఢిల్లీ దశ మారింది. 2019లో ప్లేఆఫ్స్, 2020లో ఫైనల్ కు చేర్చి జట్టును బలంగా నిలిపాడు. ఆ తర్వాత 2021లో రిషబ్ పంత్ సారథ్యంలోనూ జట్టు ప్లేఆఫ్స్ కు చేరింది. కానీ ఆ తరువాత ఈ జట్టు మేనేజ్మెంట్ శ్రేయస్ అయ్యర్, పంత్ ఇద్దరిని వదిలేసుకోవడం అతిపెద్ద పొరపాటు. అయితే పంజాబ్ తో పోలిస్తే ఢిల్లీకి సక్సెస్ రేటు కొంచెం ఎక్కువే ఉన్నా, ట్రోఫీ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలింది.

అసలు సమస్య

నిజానికి కెప్టెన్లను మార్చడం అనేది కేవలం పైకి కనిపించే సమస్య మాత్రమే. అసలు లోపం బలమైన టీమ్ ను నిర్మించుకోవడంలో ఉంది. పంజాబ్ జట్టు ప్రతీ వేలంలో దాదాపు జట్టును మార్చేస్తూ జట్టులో నిలకడ లేకుండా చేస్తోంది. ఢిల్లీలో స్టార్ ఆటగాళ్లు ఆడినా, వాళ్లను ఎక్కువ సీజన్లలో ఫ్రాంచైజీలో కొనసాగించలేదు. సీఎస్‌కే, ముంబయి జట్లు అలా కాదు. తమ స్టార్ ఆటగాళ్లను దాదాపుగా కొనసాగించే ప్రయత్నమే చేస్తాయి. అదే వారి సక్సెస్ సీక్రెట్. నాయకత్వం ఒక్కటే మ్యాచ్ లను గెలిపించదు, ఆ నాయకుడికి అండగా ఉండే బలమైన ఆటగాళ్లు లేకపోవడమే ఈ రెండు జట్లకు శాపంగా మారింది.

2026లో పరిస్థితి మారుతుందా

ఐపీఎల్ 2026 సీజన్ లో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ బలంగానే బరిలోకి దిగుతున్నాయి. పంజాబ్ కింగ్స్ జట్టును శ్రేయస్ మళ్లీ అయ్యర్ నడిపించనుండగా, రిక్కీ పాంటింగ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్ బాధ్యతలను అక్షర్ పటేల్ చేపట్టాడు. ఈ జట్టుకు హేమాంగ్ బదాని కోచ్‌గా ఉన్నారు. ఈసారైనా ఈ జట్లలో నిలకడను తీసుకువస్తాయా అనేది చూడాలి!

## సన్‌రైజర్స్ కాంట్రవర్సీలోకి లలిత్ మోదీ ఎంట్రీ

## పాక్ ప్లేయర్ ను కొన్నందుకు 'కాల్ మీ' అంటూ పోస్ట్!

### కావ్యామారన్ కు లలిత్ మోదీ మెసేజ్- సన్ రైజర్స్ వివాదంలోకి ఐపీఎల్ మాజీ ఛైర్మన్- ఏమన్నారంటే





ఇంగ్లాండ్ డొమెస్టిక్ లీగ్ 'ది హండ్రెడ్'లో పాకిస్థాన్ కు చెందిన ఆటగాడిని సన్ రైజర్స్ ఫ్రాంచైజీ కొనుగోలు చేయడంపై ఇంకా వివాదం కొనసాగుతూనే ఉంది. ఆ ఫ్రాంచైజీ యజమాని కావ్యామారన్ చర్యలతో టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ఆగ్రహంగా ఉన్నారు. దీంతో సోషల్ మీడియాలో విమర్శలు చేస్తున్నారు. దీనిపై ఐపీఎల్ మాజీ ఛైర్మన్, వ్యాపారవేత్త లలిత్ మోదీ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్టు షేర్ చేశారు. ఇటీవల ది హండ్రెడ్ లీగ్ కు సంబంధించి జరిగిన వేలంలో పాక్ బౌలర్ అబ్రార్ అహ్మద్ ను సన్ రైజర్స్ లీడ్స్ జట్టు 1,90,000 పౌండ్లకు (సుమారు రూ. 2.34 కోట్లు) కొనుగోలు చేసింది. అయితే భారత్- పాకిస్థాన్ మధ్య ఉన్న ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ నుంచి దాయాది దేశం ఆటగాళ్లను ఎప్పుడో బ్యాన్ చేశారు. అలాగే ఐపీఎల్ కు చెందిన ఫ్రాంచైజీలు సైతం విదేశీ లీగ్‌లలో పాకిస్థానీ ఆటగాళ్లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపవు. కానీ, సన్‌రైజర్స్ కొనుగోలు చేయడంతో ఇది హాట్ టాపిక్‌గా మారింది. దీనిపైనే కావ్యా మారన్ కు ఏదో సలహా ఇస్తున్నట్లు లలిత్ మోదీ ట్వీట్ చేశారు. మీ! 'పాకిస్థాన్ ఆటగాడిపై రూ.2.34 కోట్ల పెట్టుబడి పెట్టడంతో అభిమానులు ఇప్పటికే ఆగ్రహంతో ఉన్నారు కదా. ఇలాంటి సమయంలోనే పరిస్థితులను ఎలా మేనేజ్ చేయాలి? మళ్లీ మన సామ్రాజ్యాలను ఎలా నిర్మించుకోవాలో నాకు బాగా తెలుసు. కాల్ మీ ' అని లలిత్ మోదీ ఎక్స్ లో పోస్టు చేశారు. అయితే ఇందులో కావ్య పేరును ప్రత్యక్షంగా ప్రస్తావించలేదు. కానీ ఈ పోస్టుకు ది హండ్రెడ్ లీగ్, సన్ రైడర్స్ లీడ్స్ ఎక్స్ అకౌంట్ లను మెన్షన్ చేయడంతో ఇది పాక్ ఆటగాడిని కొనుగోలు చేయడంపైనే అని క్లారిటీ వచ్చింది. అయితే తనకు సంబంధం లేకున్నా ఏదో కాంట్రవర్సీలతో లలిత్ తరచూ వార్తల్లో నిలుస్తుంటారు. ఇప్పుడు తాజా పోస్టు చేయడంతో కావ్యకు 'ఉచిత సలహా' ఇస్తున్నారంటూ నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ పన్ను ఎగవేతకు సంబంధించి కేసులు ఉన్నాయి. అలాగే ఐపీఎల్ కు సంబంధించి బ్రాడ్ కాస్టింగ్ హక్కుల కేటాయింపులో ఆయన లాభం పొందినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఆయన విదేశాల్లో ఉంటున్నారు. సన్ రైజర్స్ లీడ్స్ జట్టు హ్యారీ బ్రూక్ (కెప్టెన్), మిచెల్ మార్ష్, అబ్రార్ అహ్మద్, నాథన్ ఎల్లిస్, బ్రైడాన్ కార్స్, ర్యాన్ రికెల్టన్ (బ్యాటర్/వికెట్ కీపర్), జాక్ క్రాలీ, మాథ్యూ పాట్స్, డాన్ లారెన్స్, బెన్ హోవెల్, టామ్ లాస్, టామ్ అల్సోప్, రీస్ టోప్లీ, ఎడ్వర్డ్ బర్నార్డ్

## ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే షాక్- స్టార్ ప్లేయర్లు దూరం- రాజస్థాన్, ఢిల్లీ, SRH జట్లకు భారీ ఎదురుదెబ్బ!







### ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ సీజన్ కు దూరమే ఢిల్లీ క్యాపిటల్స్ కు బ్రేక్ ఇవ్వనున్న ఆస్ట్రేలియా స్టార్ పేసర్- సన్ రైజర్స్ నుంచి తప్పుకున్న మరో ఇంగ్లీష్ ప్లేయర్

క్రికెట్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్ 2026 రసవత్తర పోరుకు సమయం దగ్గరపడింది. మార్చి 28 నుంచి పండగ మొదలుకావాల్సి ఉండగా, టోర్నీ ప్రారంభానికి ముందే పలు జట్లకు ఊహించని షాకులు తగులుతున్నాయి. తమ జట్ల విజయాల్లో కీలక పాత్ర పోషిస్తారని భావించిన స్టార్ ప్లేయర్లు గాయాల బారిన పడి దూరం కావడం అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ వంటి జట్లు తమ ప్రధాన అస్త్రాలను కోల్పోయి ఇప్పుడు ప్రత్యామ్నాయాల వేటలో పడ్డాయి. సీజన్ ఆరంభానికి ముందే ఐపీఎల్ గ్లామర్‌ను తగ్గించేలా వరుసగా ఆటగాళ్లు తప్పుకుంటున్న ఈ పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. ఆ వివరాల్లోకి వెళితే

రాజస్థాన్ రాయల్స్‌కు కోలుకోలేని దెబ్బ

రాజస్థాన్ రాయల్స్ జట్టుకు సీజన్ మొదలవ్వక ముందే భారీ ఎదురుదెబ్బ తగిలింది. చెన్నై సూపర్ కింగ్స్ నుంచి ట్రేడ్ ద్వారా రాజస్థాన్ లోకి వచ్చిన ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్ సామ్ కరన్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యే అవకాశం ఉంది. మార్చి 5న భారత్ తో జరిగిన టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ తర్వాత ఆయన ఎటువంటి మ్యాచ్ ఆడలేదు. కరన్ లేకపోవడం వల్ల ఆల్ రౌండర్ల విభాగంలో రాజస్థాన్ బలహీనపడనుంది. ప్రస్తుతం ఆ జట్టులో రవీంద్ర జడేజా, డోనోవన్ ఫెరీరా వంటి ఆల్ రౌండర్లు ఉన్నప్పటికీ, కరన్ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడి కోసం రాయల్స్ తీవ్రంగా అన్వేషిస్తోంది.

రాజస్థాన్ కెప్టెన్సీలో మార్పు

ఈసారి రాజస్థాన్ రాయల్స్ జట్టుకు సరికొత్త సారథి రాబోతున్నాడు. యువ ఆటగాడు రియాన్ పరాగ్ 2026 సీజన్ లో రాజస్థాన్ జట్టును నడిపించనున్నాడు. మార్చి 30న గౌహతి వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే పోరుతో రాజస్థాన్ తన ఆటను ప్రారంభించనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 4న అహ్మదాబాద్‌లో గుజరాత్‌తో, ఏప్రిల్ 7, 10 తేదీల్లో గౌహతిలోనే ముంబై, బెంగళూరు జట్లతో తలపడనుంది. సామ్ కరన్ లేని లోటును రియాన్ పరాగ్ తన కెప్టెన్సీలో ఎలా అధిగమిస్తాడో చూడాలి.

ఢిల్లీ క్యాపిటల్స్ కు మిచెల్ స్టార్క్ షాక్

ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కూడా తన ప్రధాన పేసర్ మిచెల్ స్టార్క్ సేవలను ఆరంభ మ్యాచుల్లో కోల్పోనుంది. గతేడాది వేలంలో రూ. 11.75 కోట్లకు ఢిల్లీ సొంతం చేసుకున్న ఈ ఆసీస్ స్పీడ్ గన్, టోర్నీ మొదట్లో అందుబాటులో ఉండడు. రాబోయే అంతర్జాతీయ షెడ్యూల్ దృష్టిలో ఉంచుకుని స్టార్క్ కు విశ్రాంతి అవసరమని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. పవర్ ప్లే ఓవర్లలో వికెట్లు తీయడంలో దిట్ట అయిన స్టార్క్ లేకపోవడం వల్ల ఢిల్లీ బౌలింగ్ విభాగంలో పట్టు కోల్పోయే ప్రమాదం ఉంది. ఆయన మళ్లీ ఎప్పుడు జట్టులో చేరుతాడనేది రాబోయే వారాల్లో రిటర్న్ టు ప్లే ప్రోటోకాల్స్ బట్టి తెలుస్తుంది.

సన్ రైజర్స్ హైదరాబాద్ కు వరుస కష్టాలు

సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు పరిస్థితి కూడా ఏమీ బాగోలేదు. ఆ జట్టు ఆల్ రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ పాదానికి గాయం కావడంతో ఐపీఎల్ 2026 నుంచి పూర్తిగా తప్పుకున్నాడు. రూ. 3 కోట్లకు కొనుగోలు చేసిన ఎడ్వర్డ్స్, తన ఐపీఎల్ అరంగేట్రం కోసం ఇంకా వేచి చూడాల్సిందే. బిగ్ బాష్ లీగ్ లో 19 వికెట్లు తీసి మంచి ఫామ్ లో ఉన్న ఎడ్వర్డ్స్ దూరం కావడం ఎస్ఆర్‌హెచ్ కు పెద్ద లోటే. ఇప్పటికే కమిన్స్ గాయం వల్ల ఆందోళనలో ఉన్న హైదరాబాద్ కు ఇది అదనపు భారం.

ఇషాన్ కిషన్ చేతికి హైదరాబాద్ పగ్గాలు

సన్ రైజర్స్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ వెన్నునొప్పి కారణంగా సీజన్ ఆరంభ మ్యాచులకు దూరం కావడంతో, ఇషాన్ కిషన్ జట్టు పగ్గాలు చేపట్టనున్నాడు. కమిన్స్ కోలుకునే వరకు ఇషాన్ నాయకత్వంలోనే హైదరాబాద్ బరిలోకి దిగనుంది. మార్చి 28న బెంగళూరులో డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీతో జరిగే తొలి మ్యాచ్ లోనే ఇషాన్ తన కెప్టెన్సీ సత్తాను నిరూపించుకోవాల్సి ఉంది. కొత్త కెప్టెన్, కీలక బౌలర్ల గైర్హాజరీలో సన్ రైజర్స్ ప్రయాణం ఎలా సాగుతుందో అన్నది ఆసక్తికరంగా మారింది. కేవలం స్టార్క్, కమిన్స్ మాత్రమే కాకుండా జోష్ హేజిల్‌వుడ్, నాథన్ ఎల్లిస్ వంటి ఇతర ఆస్ట్రేలియా పేసర్లు కూడా గాయాల కారణంగా ఆరంభ మ్యాచులకు దూరం కానున్నారు. హేజిల్‌వుడ్ ఆర్‌సీబీకి, కమిన్స్ ఎస్ఆర్‌హెచ్‌కి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆస్ట్రేలియా ప్రధాన పేసర్లందరూ ఒకేసారి గాయాల బారిన పడటం, విశ్రాంతి తీసుకోవడం వల్ల ఆయా జట్ల బౌలింగ్ విభాగాలు బలహీనమయ్యాయి. ఈ కీలక బౌలర్లు లేని సమయంలో దేశీయ బౌలర్లు ఎంతవరకు రాణిస్తారో చూడాలి.

## భారత్‌లో 2028 ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్- ఏ స్టేట్‌లో జరగనున్నాయంటే



### 2028లో జరగనున్న ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యమివ్వనున్న భారత్ ఖరారు చేసిన ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్

2028లో ప్రతిష్టాత్మక ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. పోలాండ్‌లోని టోరూన్ నగరంలో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. 2028 సంవత్సరానికి గానూ ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఆతిథ్య హక్కులను భారత్‌కు అప్పగించామని వరల్డ్ అథ్లెటిక్స్ వైస్ ప్రెసిడెంట్ అదిల్లే సుమరివాలా ప్రకటించారు.

ఈ ఏడాది పోలాండ్ వేదికగా మెగా ఈవెంట్

ఈ ఏడాదికి గానూ ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ పోలాండ్ నగరంలో మార్చి 20-22 వరకు జరగనుంది. ఈ ఈవెంట్ ప్రారంభం కావడానికి ఒక రోజు ముందు జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ 2028లో ప్రతిష్టాత్మక ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యం ఇచ్చే బాధ్యతకు భారత్‌కు అప్పగించింది. ఈ క్రమంలో ఈ మెగా ఈవెంట్ ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లోని కళింగ ఇండోర్ అథ్లెటిక్స్ స్టేడియంలో జరగనుంది. కాగా, 2028 ప్రపంచ ఇండోర్ ఛాంపియన్‌షిప్ కోసం తమ బిడ్‌ను ఈ ఏడాది ప్రారంభంలోనే భారత అథ్లెటిక్స్ సమాఖ్య (ఏఎఫ్ఐ) వేసింది. దీంతో ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్ నుంచి ఇద్దరు సభ్యుల బృందం ఈ ఏడాది జనవరిలో భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం కాంప్లెక్స్‌లో ఉన్న అత్యాధునిక ఇండోర్ సదుపాయాన్ని పరిశీలించింది. ఈ క్రమంలో తాజా నిర్ణయం వెలువడింది.

హర్షం వ్యక్తం చేసిన ఏఎఫ్ఐ అధ్యక్షుడు సగూ

కాగా, 2028లో జరగబోయే ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ ఆతిథ్య హక్కులు భారత్‌కు దక్కడంపై ఏఎఫ్ఐ అధ్యక్షుడు బహదూర్ సింగ్ సగూ సంతోషం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై భారత అథ్లెటిక్స్ స్థాయి పెరుగుతోందనడానికి ఈ పరిణామం ఒక సూచిక అని పేర్కొన్నారు. "ప్రపంచ అథ్లెటిక్స్ 2028 ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌ను నిర్వహించే బాధ్యతను భారత్‌కు అప్పగించింది. ఇది భారత అథ్లెటిక్స్ స్థాయి పెరుగుదలకు నిదర్శనం. ప్రముఖ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా వరుసగా ఒలింపిక్, ప్రపంచ పతకాలు గెలిచినప్పటి నుంచి భారత ట్రాక్ అండ్ ఫీల్డ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది." అని బహదూర్ సింగ్ సగూ వెల్లడించారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ప్రతిష్టాత్మక ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి న్యూజిలాండ్ కూడా గతంలో ఆసక్తిని వ్యక్తం చేసింది. అయినప్పటికీ 2028లో ఈ మెగా ఈవెంట్‌ను నిర్వహించే అవకాశం భారత్‌కు దక్కింది. భారత్ పోటీలో ఉన్నందున ఆతిథ్య దేశాన్ని ఎంపిక చేసే నిర్ణయం తీసుకున్నప్పుడు తమను లోపలికి అనుమతించలేదన్నారు సాంకేతిక కమిటీ ఛైర్మన్, ఏఎఫ్ఐ మాజీ కార్యదర్శి రవీందర్ చౌదరి. ఆ తర్వాత ప్రపంచ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని భారత్‌కు ఇచ్చినట్లు వరల్డ్ అథ్లెటిక్స్ కౌన్సిల్స్ ప్రకటించిందని తెలిపారు.

3రోజులపాటు ఈవెంట్లు

ప్రపంచ ఇండోర్ ఛాంపియన్‌షిప్స్‌లో సాధారణంగా మూడు రోజుల పాటు 26 ఈవెంట్‌లు (పురుషులకు, మహిళలకు చెరో 13) జరుగుతాయి. పోలాండ్‌లో జరుగుతున్న ఈ ఎడిషన్‌లో 4×400 మీటర్ల మిక్స్‌డ్ రిలేను మొదటిసారిగా నిర్వహిస్తున్నారు. ఆ 13 ఈవెంట్లలో 60 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500మీటర్లు, 3000 మీటర్లు, 60 మీటర్ల హర్డిల్స్, 4×400 మీటర్ల రిలే, హై జంప్, పోల్ వాల్ట్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, షాట్ పుట్, హెప్టాథ్లాన్ (మహిళలకు పెంటాథ్లాన్) ఉన్నాయి.

భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం కాంప్లెక్స్‌లో 2024లో ప్రారంభమైంది. అక్కడి అత్యాధునిక ఇండోర్ ఫెసిలిటీలో 2028 ఏషియన్ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి భారత్ కూడా బిడ్ దాఖలు చేసింది. ఈ క్రమంలో ఏషియన్ అథ్లెటిక్స్ అసోసియేషన్‌కు చెందిన ఇద్దరు సభ్యుల ప్రతినిధి బృందం ఈ ఏడాది కళింగ స్టేడియం కాంప్లెక్స్‌ను పరిశీలించింది. కాగా, భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలోని ఇండోర్ ఫెసిలిటీలో మార్చి 24-25 వరకు తొలి జాతీయ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఇండోర్ అథ్లెటిక్స్ సెంటర్‌లో 200 మీటర్ల సింథటిక్ ట్రాక్, 80 మీటర్లు ప్లస్ 20 మీటర్ల రన్నింగ్ ట్రాక్, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, పోల్ వాల్ట్, షాట్ పుట్ కోసం ప్రత్యేక ట్రాక్‌లు ఉన్నాయి. పూర్తికాల కోచింగ్ తీసుకుంటున్న వారి కోసం ఈ ఫెసిలిటీలో 60 ట్విన్ షేరింగ్ రూమ్స్ ఉన్నాయి. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలన్న దేశ ఆకాంక్షకు అనుగుణంగా, భారత్ అనేక ప్రతిష్టాత్మక ప్రపంచ అథ్లెటిక్స్ ఈవెంట్‌ల కోసం బిడ్లు దాఖలు చేసింది. అహ్మదాబాద్‌లో జరగనున్న 2028 ప్రపంచ అండర్-20 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌తో పాటు 2031 ప్రపంచ (సీనియర్) అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ కోసం కూడా భారత్ బిడ్ దాఖలు చేయనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ 2030లో జరగబోయే కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com